




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కర్నూలు నంద్యాల

బుధవారం | 23 ఏప్రిల్ 2025

పేజీలు 8


## ముమ్మరంగా ఉపాధి పనులు కల్పించాలి

**ఫార్మ్ పాండ్స్ నిర్మాణాలు జూన్‌లోపు పూర్తి చేయాలి**

**ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయండి**

**కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** వేసవిలో ముమ్మరంగా ఉపాధి పనులు కల్పించాలని, ఏప్రిల్, మే, జూన్ మాసాలకు 90శాతం లక్ష్యాలను సాధించేవిధంగా పనులు కల్పించాలని జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా ఎంపిడిఓలను ఆదేశించారు. మంగళవారం కర్నూలు కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ ఉపాధి హామీ, హౌసింగ్, గ్రామ,వార్డు సచివాలయాల సర్వీసుల అంశాలపై జిల్లా అధికారులు, ఎంపిడిఓలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న మూడు మాసాల్లో వ్యవసాయ పనులు ఉండవు కాబట్టి ఉపాధి హామీ పనుల కింద ఈ సమయంలో ఎక్కువ పనులు కల్పిస్తే కూలీలకు ప్రయోజనం కలుగుతుందన్నారు. కోడుమూరు, ఓర్వకల్లు, దేవనకొండ, చిప్పగిరి మండలాల్లో రోజువారి లక్ష్యంలో భాగంగా కేవలం 60 శాతం మందికి మాత్రమే పనులు కల్పించారని కలెక్టర్ ఎంపిడిఓలను ప్రశ్నించారు. మద్దికెర మండలం 21శాతం లక్ష్యం సాధిస్తే నందవరం, గోనెగండ్ల, హాలహర్వి, ఆస్పరి మండలాలు 7శాతం లక్ష్యాలు మాత్రమే సాధించడం ఏమిటని ఆయా మండలాల ఎంపిడిఓలను ప్రశ్నించారు. వెనుకబడిన మండలాలు, ఏపిఓలతో మాట్లాడి పనుల పురోగతి తెలుసుకుని రావాలని వచ్చే వారానికి కూడా ఇదే పరిస్థితి కొనసాగితే షోకాజు నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ డ్వామా పిడిని ఆదేశించారు. జిల్లాలో 8500ఫార్మ్‌పాండ్‌లను జూన్‌లోపు పూర్తి చేయాలనే లక్ష్యం ఉన్నప్పటికీ

మిగతా 2లో

## అడుగంటిన శ్రీశైలం డ్యాం

**శ్రీశైలం,మేజర్‌న్యూస్:** నంద్యాల జిల్లాలోని శ్రీశైల జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగుల నుండి మంగళవారం ఉదయం 816.20అడుగులుగా డెడ్ స్టోరేజ్ లెవెల్ దిగువకు చేరుకుంది. గడిచిన 24 గంటల వ్యవధిలో తెలంగాణ పరిధిలోని ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం 1,696 క్యూసెక్కుల నీటిని విడుదలచేశారు. జలాశయం నుంచి నీటి ఆవిరి రూపంలో 327 క్యూసెక్కుల నీరు ఆవిరైంది. 0.75 4 మిలియన్ యూనిట్ల విద్యుత్తును ఉత్పత్తి చేశారు. 24 గంటల వ్యవధిలో 2695 క్యూసెక్కుల నీరు విడుదల కాగా..ప్రస్తుతం డ్యాంలో 47.7648 టీఎంసీల నీరు నిల్వగా నమోదైంది.

మిగతా 2లో

- ప్రస్తుతం డ్యాంలో 47.7648 టీఎంసీల నీరు నిల్వగా నమోదు
- ఈనెల 28న శ్రీశైలం డ్యామ్ ను పరిశీలించనున్న నిపుణుల కమిటీ



## చేనేత కుటుంబాలకు అండగా కూటమి ప్రభుత్వం

- రాష్ట్ర రోడ్లు,భవనాలు,పెట్టుబడులు,మౌళిక శాఖ మంత్రి బిసి.జనార్ధన్‌రెడ్డి
- చేనేతలకు మగ్గాలు పంపిణీ కార్యక్రమం
- కార్యక్రమానికి హాజరై మగ్గాలను పంపిణీ చేసిన మంత్రి బిసి

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** చేనేత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని రాష్ట్ర రోడ్లు భవనాలు పెట్టుబడులు మరియు మౌళిక సదుపాయాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి అన్నారు. మంగళవారంనాడు బనగానపల్లె మండల పరిధిలోని నందివర్గం గ్రామంలో చేనేత మగ్గాల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి

మిగతా 2లో



చేనేత మగ్గాలను పంపిణీ చేస్తున్న మంత్రి బి.సి

## జర్నలిస్టుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తా



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఫరూక్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** జర్నలిస్టులు నిరంతరం ప్రజల సమస్యలను తెలుసుకుంటూ తెలుసుకున్న వాటిని తన కలానికి పదునుపెడుతూ అధికారుల దృష్టికి, ప్రభుత్వానికి తెలియజేస్తున్నారని.. ప్రభుత్వానికి, ప్రజలకు వారధులుగా జర్నలిస్టులు అని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు.

మిగతా 2లో

- ప్రభుత్వానికి ..ప్రజలకు మధ్య వారధులు జర్నలిస్టులు
- అక్రిడియేషన్ల విషయాన్ని మంత్రి పార్ధసారధితో మాట్లాడుతా
- రాష్ట్ర న్యాయ శాఖ మంత్రి ఎన్.ఎం.డి ఫరూక్
- సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు తగదు
- అక్రిడియేషన్ సమస్యలను తొలగించాలి-ఐవి.సుబ్బారావు

## వడదెబ్బతో వృద్ధురాలు మృతి

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** వడదెబ్బ తగిలి వృద్ధురాలు మృతి చెందిన సంఘటన మంగళవారం కోవెలకుంట్లలో చోటు చేసుకుంది. మండలంలోని భీమునిపాడు గ్రామానికి చెందిన సారమ్మ (60) అనే వృద్ధురాలు గ్రామంలో మిరప పంట కోత కోసేందుకు పొలానికి వెళ్లగా వడదెబ్బ తగలడంతో ఇంటికి వచ్చింది. కోవెలకుంట్ల ఆసుపత్రికి వచ్చి చూపించుకునేందుకు రాగా ఓ ప్రైవేట్ ఆసుపత్రి సమీపంలో కుప్పకూలి చనిపోయింది. వడదెబ్బతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.



## ట్యాబ్ ఇవ్వనందుకు విద్యార్థి ఆత్మహత్య

**కర్నూలు క్రైం, మేజర్ న్యూస్ :** సెల్‌ఫోన్‌కు అలవాటు పడ్డ ప్రశాంత్ (17)అనే విద్యార్థి తన తల్లి ట్యాబ్ ఇవ్వనందుకు మనస్థాపానికి గురై ఇంట్లో ఎవ్వరు లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వన్‌టౌన్ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. తిరుమలేష్, ఎం రాణి దంపతులు చిదంబరరావు వీధిలో నివాసముంటున్నారు. తండ్రి తిరుమలేష్ నగరం లో వెల్డింగ్ పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించేవాడు. వీరి రెండవ కుమారుడు

మిగతా 2లో



మృతిచెందిన విద్యార్థి ప్రశాంత్

## ఏజిఎస్ సంస్థ ఉద్యోగుల ఘరానా మోసం

**బ్యాంకు సొమ్ము దాదాపు రూ.28 లక్షలు స్వాహా**

**నలుగురి పై కేసు నమోదు**

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలోని ఏజిఎస్(ట్రాన్‌సెక్షన్ టెక్నాలజీస్) సంస్థ ఉద్యోగులు ఘరానా మోసానికి పాల్పడి రూ.27,97,900 లక్షలు స్వాహా చేశారు. ఈ మేరకు మంగళవారం స్టేట్ బ్యాంక్ మెయిన్ బ్రాంచ్ చీఫ్ మేనేజర్ ఆలూరు శ్రీనివాసశాస్త్రి 2వ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. జనవరి నెలలో స్టేట్ బ్యాంకు మెయిన్ బ్రాంచ్ నుంచి నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న ఏటిఎంలలో డబ్బులు పెట్టేందుకు ఏజిఎస్ సంస్థ ఉద్యోగులైన రాఘవేంద్ర, ఉదయ్ కుమార్,మధుమోహన్,

మిగతా 2లో

సూర్య



# ముమ్మరంగా ఉపాధి పనులు కల్పించాలి

(మొదటి పేజి తరువాయి)

ఇంకా అనేక మండలాల్లో ఎందుకు మంజూరు చేయలేదని ఎంపిడిఓలను అడిగారు. పశువుల నీటితొట్టి నిర్మాణాలకు సంబంధించి అన్ని మండలాల్లో ఎక్కువ శాతం గ్రౌండ్ అయ్యాయని త్వరితగతిన వీటిని పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. హౌసింగ్‌కు సంబంధించి ఏప్రిల్ 19నుండి జూన్ 1వ తేదీ వరకు 11వేలకు పైగా ఇళ్ల నిర్మాణాలు లక్ష్యంగా ఉందని అందులో 5700ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేశామని పెండింగ్‌లో ఉన్న 5,900ఇళ్ల నిర్మాణాలను కూడా జూన్ 1నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. డివిజన్‌ల వారిగా ఆధార్ నమోదుపై సమీక్ష చేసి పురోగతి తీసుకొచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదోని సబ్ కలెక్టర్, పత్తికొండ, కర్నూలు ఆర్డీఓలను ఆదేశించారు. ఐసిడిఎస్ అధికారులతో సమన్వయం చేసుకుని డ్రైవ్‌మోడ్‌పై పురోగతి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు.

# ఏజిఎస్ సంస్థ ఉద్యోగుల ఘరానా మోసం

(మొదటి పేజి తరువాయి)

షేక్ ఖాజా మోహిద్దీన్‌లకు అప్పజెప్పగా వాటిని ఏటిఎంలలో పెట్టకుండ రూ. 27,97,900లు స్వాహా చేశారన్నారు. మార్చి నెలలో లెక్కలు చూసుకోగ జనవరి నెలలోని ట్రాన్‌సెక్షన్‌లో రూ.28లక్షల తేడాను గుర్తించారు. దీంతో ఏజిఎస్ ఉద్యోగులకు ఇచ్చిన డబ్బును ఏటిఎంలలో పెట్టకుండ కాజేసినట్లు తెలుసుకున్నారు. దీనిపై ఆరాతీయగా అప్పటివరకు ఏజిఎస్ సంస్థ ఉద్యోగులకు జీతాలు ఇవ్వకపోవడంతో ఏటిఎంలలో పెట్టాల్సిన డబ్బును తీసుకుని సమ్మెలోకి వెళ్లారు. దీంతో ప్రభుత్వ సొమ్ము చోరీకి గురైందని గుర్తించిన మేనేజర్ పై నలుగురు వ్యక్తులపై ఫిర్యాదు చేయడంతో మేనేజర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు చీటింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సిఐ నాగరాజరావు తెలిపారు.

# అడుగంటిన శ్రీశైలం డ్యాం

(మొదటి పేజి తరువాయి)

**ఈనెల 28న శ్రీశైలం డ్యామ్ ను పరిశీలించనున్న నిపుణుల కమిటీ :** శ్రీశైలం జలాశయాన్ని ఈనెల 28న నిపుణులకమిటీ పరిశీలించ నుంది.శ్రీశైలం ప్రాజెక్టును ఏళ్ల తరబడి ప్లంజ్ పూల్ సమస్య వేధిస్తోంది. ఫలితంగా జలాశయానికి పెనుముప్పు ఉందని..దీనిని వెంటనే పూడ్చేలా చర్యలు తీసుకోవాలని గతంలోనే నిపుణులు హెచ్చరించారు.డ్యామ్ భద్రతకై రూ.100 కోట్ల నిధులకు పైగా అధికారులు గత ప్రభుత్వంలో నివేదికలు సమర్పించిన విషయం తెలిసిందే.ప్రస్తుతం డ్యామ్ భద్రతపై కూటమి ప్రభుత్వం ప్రధానం గా రాష్ట్ర సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టిసారించారు.ఈ నేపథ్యంలో నిపుణుల కమిటీ జలాశయాన్ని పరిశీలించనున్నది.



**పాస్‌పోర్టు పోయినది**

గుడిపల్లి అనంతకృష్ణ S/O గుడిపల్లి విశ్వనాథమయ్య పాస్‌పోర్టు నెంబర్ F 6985178 కర్నూలు బళ్లారి చౌరస్తా నందు 12-04-2025వ తేదీన పోయినది. ఎవరికైనా దొరికిన యడల ఈ క్రింది నెంబర్‌కు తెలియజేయగలరు.

ఫోన్ : 9640078675

## చేనేత కుటుంబాలకు

# అండగా కూటమి ప్రభుత్వం

(మొదటి పేజి తరువాయి)

హాజరయ్యారు. వారు నందిర్గం గ్రామానికి చేరుకోగానే స్థానిక నాయకులు ఉమామహేశ్వర రావు ఆధ్వర్యంలో మంత్రి బి.సికి ఘనస్వాగతం పలికారు. బనగానపల్లె క్లస్టర్ డెవలప్ మెంట్ ప్రోగామ్‌లో భాగంగా తొలివిడతగా మంజూరైన చేనేత మగ్గాలు పవర్‌లూమ్స్ మంత్రి బి.సి చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపించినప్పటి నుంచి చేనేత అంటూ తెలుగుదేశం పార్టీ అనే విధంగా నేతన్నలతో అనుబంధం ఏర్పడిందని తెలిపారు. గతంలో ఎన్నడు లేని విధంగా కూటమి ప్రభుత్వం చేనేత కుటుంబాలకు అండగా నిలుస్తోందని నందివర్గం గ్రామంలో 75మందికి 28లక్షలు విలువ చేసే చేనేత మగ్గాలు మరియు పరికరాలను అందించడం జరిగిందన్నారు. చేనేత కుటుంబాలకు 200యూనిట్ల వరకు ఉచిత కరెంటును అందిస్తున్నామని పవర్‌లూమ్ యంత్రాలు ఉపయోగించే చేనేత కుటుంబాలకు 500యూనిట్ల వరకు కరెంటు ఉచితంగా ఇవ్వడం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే సాధ్యమైందన్నారు. చేనేతల కోసం టెక్స్‌టైల్ పాలసి అమలులోకి తీసుకొచ్చామని జి.ఎస్టీ నుంచి కూడా మినహాయింపు ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. చేనేతలకు 50ఏళ్లకే ఫించన్‌ను కూటమి ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండలస్థాయి అధికారులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# ట్యాబ్ ఇవ్వనందుకు విద్యార్థి ఆత్మహత్య

(మొదటి పేజి తరువాయి)

ప్రశాంత్ టెన్త్ ఫెయిల్ అయ్యి గత కొంత కాలంగా ఇంట్లోనే ఉంటున్నాడు. గత నెలలో జరిగిన టెన్త్ పరీక్షల్లో ప్రశాంత్ ఫెయిల్ సబ్జెక్టులను కూడా రాశాడు. సెల్‌ఫోన్‌కు అలవాటు పడి ట్యాబ్‌లో గేమ్స్ ఆడుకుంటూ, వీడియోలు చూసుకుంటూ ఉండేవాడు. ఈ విషయంపై తల్లి మందలించి ట్యాబ్ ఇవ్వకపోవడంతో మనస్థాపానికి గురై తల్లికి చెప్పకుండ ఇంటి పైన ఉన్న రేకుల షెడ్డులో కొక్కికి చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తల్లి వచ్చి చూడగా ఉరి వేసుకోవడంతో బంధువులు,చుట్టుపక్కల వారి సహాయంతో వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఆసుపత్రిలో వైద్యులు పరీక్షించగా అప్పటికే మృతిచెందినట్లు డాక్టర్లు తెలిపారు. సమాచారం తెలుసుకున్న వన్ టౌన్ పోలీసులు ఆసుపత్రికి వెళ్లి మరణానికి గల కారణాలను తెలుసుకుని పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని మార్చురీకి తరలించారు. తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తుమన్నామని వన్‌టౌన్ పోలీసులు తెలిపారు.

# జర్నలిస్టుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తా



మాట్లాడతున్న రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు



మాట్లాడుతున్న ఖండే శ్యామ్‌సుందర్‌లాల్

(మొదటి పేజి తరువాయి)

మంగళవారం శ్రీరామకృష్ణ పిజి కళాశాల సమావేశ భవనంలో ఏపియూడబ్ల్యుజె నంద్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి మంత్రి ఫరూక్‌తో పాటు ఏపియూడబ్ల్యుజె రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్యాం సుందర్‌లాల్‌లు పాల్గొనగా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు చలంబాబు, ఏపియూడబ్యుజే ప్రధాన కార్యదర్శి ఉస్మాన్‌బాష, సీనియర్ పాత్రికేయులు జనార్ధన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, కర్నూలు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నాగరాజు, శ్రీనివాసగౌడ్, ఐజెయు నాయకులు నాగరాజు, సాక్షి మద్దిలేటి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు. నంద్యాల జిల్లా ఏపియూడబ్ల్యుజె అధ్యక్షుడు మధుబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ప్రస్తుతం సోషల్ మీడియాలో ఇష్టం వచ్చినట్లు రాస్తున్నారని, అది మంచిది కాదని తెలిపారు. జర్నలిస్టులు అహర్నిశలు కష్టపడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి వారధులుగా ఉన్నారన్నారు. గతంలో తాను కొంత మంది సీనియర్ జర్నలిస్టులు ఉండేవారని, ఇప్పుడు ఎక్కువగా ఉన్నారన్నారు. జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాల విషయంలో తాను ఎప్పుడూ సహకారం అందిస్తానన్నారు. కేబినెట్ సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడుకు, సమాచార శాఖ మంత్రి పార్థసారథితో మాట్లాడి జర్నలిస్టుల సమస్యలపై మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తానని హామీనిచ్చారు. ఏపియుడబ్ల్యుజె రాష్ట్ర అధ్యక్షుడు ఐవి సుబ్బారావు మాట్లాడుతూ రాష్ట్రంలో, దేశంలో జర్నలిస్టుల పరిస్థితులు దారుణంగా ఉన్నాయని, జర్నలిస్టులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ఇందు కోసం ప్రభుత్వాలు చట్టాలు తీసుకుని తేవాల్సిన పరిస్థితి ఉందన్నారు. సోషల్ మీడియాకు నిబంధనలు కఠినతరం లేకపోవడంతో విచ్చలవిడిగా వస్తున్నాయని, వాటిని అరికట్టాలన్నారు. పత్రికా యాజమాన్యాలు తమకు అనుకూలంగా రాజకీయ పార్టీలకు వేదికగా మార్చుకుంటున్నాయన్నారు. యాజమాన్యాలు జర్నలిస్టులను జర్నలిస్టులుగానే చూడాలని పేర్కొన్నారు. సమాజంలో అసత్యాలను ప్రచారం చేయడానికి ఎవరికి హక్కు లేదన్నారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు ఎక్కువయ్యాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయాలన్నారు. తాను ఎన్నికలకు ముందు నంద్యాలకు వచ్చానని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత మొదటిసారిగా వచ్చానన్నారు. తాను గతంలోనే నంద్యాలలో మంత్రి ఫరూక్ గెలిచి మంత్రి పదవి కూడా పొందుతారని తెలిపానని గుర్తు చేశారు. ఫరూక్ సౌమ్యుడు, మృదుస్వభావి అని, ఆయన అంటే చంద్రబాబుకు ఇష్టం అని చెప్పారు. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా తెలుగుదేశం ప్రభుత్వం ఏడాది కాలంలోనే భూదందాలను అరికట్టడంతో పాటు ఇతర వాగ్ధానాలను నెరవేరుస్తూ వస్తుందన్నారు. అయితే మేనిఫెస్టోలో చెప్పిన విధంగా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిం చలేదని, ఈ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లాలని మంత్రి ఫరూక్‌ను కోరారు. గతంలో రాష్ట్ర వ్యాప్తంగా అక్రిడియేషన్లు 23వేలు ఉండేవని. వైసీపీ ప్రభుత్వం అక్రిడియేషన్లను 9వేలకు కుదించడంతో ఎంతో మంది జర్నలిస్టులు ఇబ్బందులు పడ్డారన్నారు. యువగళం పాదయాత్రలో లోకేష్ యూట్యూబర్లకు అక్రిడేషన్లు ఇస్తామని చెప్పిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అక్రియేషన్ల జారీ విషయంలో మరింత కాలయాపన జరుగుతున్నద న్నారు. కూటమి ప్రభుత్వం అందరికి అక్రిడేషన్లు ఇవ్వడానికి నిబంధనలు సడలించారని, కాని జాప్యం జరుగుతున్నదని పేర్కొన్నారు. ఇళ్ళ స్థలాల విషయానికి వస్తే ప్రభుత్వ జిఓ ప్రకారం కాకుండా నంద్యాలలో జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇస్తే బాగుంటుందని మంత్రికి సూచించారు. జర్నలిస్టులకు ప్రమాద బీమా పథకాన్ని పునరుద్ధరించాలని, హెల్త్ కార్డులను మంజూరు చేయాలని కోరారు. జర్నలిస్టుల సమస్యలపై సీఎంకు తెలపాలని మంత్రికి విన్నవించారు. ఏపియూడబ్ల్యుజెఏ యూనియన్లకు అతీతంగా జర్నలిస్టుల సమస్యలను పోరాటాలు చేస్తూ ఎన్నో విజయాలను సాధించిందన్నారు. నం ద్యాలలో ప్రెస్‌క్లబ్‌కు స్థలం కేటాయించాలని మంత్రిని కోరారు. ఏపియూ డబ్ల్యుజె కార్యవర్గ సభ్యులు శ్యాంసుందర్‌లాల్ మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని, ఏపియూడబ్ల్యుజెకు ఒక కార్యాలయాన్ని మంజూరు చేయాలని, వైసీపీ ప్రభుత్వంలో కోరగా కొన్ని యూనియున్లు అడ్డుకున్నా యని ఆరోపించారు. దీనితో కార్యాలయానికి స్థలం మంజూరు కాలేదన్నారు. ప్రెస్‌క్లబ్‌కు స్థలం కేటాయిస్తే తన వంతుగా ప్రెస్‌క్లబ్ నిర్మాణానికి రూ.5లక్షలు విరాళాన్ని ప్రకటించారు. పాఠశాలల్లో పిల్లలకు 50శాతం ఫీజు రాయితీ ఇచ్చే విధంగా కృషి చేయాలని మంత్రిని కోరారు. విద్య, వైద్యం ఖర్చుతో కూడుకున్నదని, కావున అక్రిడియేషన్‌ను ప్రతి ఒక్కరికి వచ్చే విధంగా చూడాలని తెలిపారు. ఏపియూడబ్ల్యుజె జిల్లా అధ్యక్షులు మధుబాబు మాట్లా డుతూ ఎన్నికల సమయంలో డా.బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా బడుగు, బలహీన వర్గాల ప్రతినిధులు రాజ్యాంగ నిర్మాత విగ్రహం ఏర్పాటుకు అనువైన ప్రదేశం కేటాయించాలని నిరసన తెలుపుతున్న సమయంలో అప్ప టి నంద్యాల టిడిపి అభ్యర్థి ఫరూక్ తనతో ఆ అంశంపై వివరాలు తెలుసుకున్నారన్నారు. జయంతి సందర్భంగా కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత అనువైన ప్రదేశంలో విగ్రహం ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. తాజాగా డా. బిఆర్ అంబేద్కర్ జయంతి రోజున నం ద్యాల అందరికి అమోదంతో నంద్యాల మున్సిపల్ కార్యాయలంలో విగ్రహ ఏర్పాటుకు కలెక్టర్ గణియా రాజకుమారితో కలిసి భూమి పూజ చేశారన్నారు. నంద్యాల లో జర్నలిస్టులకు ఆధార్ కార్డు, రేషన్‌కార్డు, అక్రిడియేషన్ కార్డుల ప్రామాణికంగా కాకుండా జర్నలిస్టుల హోదాలో ఇళ్లస్థలాలు ఇవ్వాలనికోరారు. చలంబాబు మాట్లాడుతూ మంత్రిగా ఫరూక్ బాధ్యతలు చేపట్టి జూన్ 12 నాటికి ఏడాది అవుతుందని, ఆలోగా నంద్యాలలో జర్నలిస్టులకు ఇళ్ల పట్టాలు అందించాలని కోరారు. ప్రభాకర్‌రెడ్డి, నాగ రాజు, జనార్ధన్‌రెడ్డి, నాగరాజుగౌడ్, శ్రీనివాస గౌడ్, రాజశేఖర్, ఉస్మాన్‌లు మాట్లాడారు అనంతరం మంత్రి ఫరూక్‌ను ఏపి యుడ బ్ల్యుజె ఘనంగా సత్కరించింది. అనంతరం రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, రాష్ట్ర కార్యవర్గసభ్యులు శ్యాంసుందర్‌లాల్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వాసు, బొజ్జనాగేంద్ర, సుబ్బయ్యలను రాష్ట అధ్యక్షులు ఐవి సుబ్బారావు ఆధ్వర్యంలో ఏపియూడబ్యుజే ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా కమిటీ సభ్యులు, సీనియర్, జూనియర్ పాత్రికేయులు, పాల్గొన్నారు.



నంద్యాల జిల్లా అధ్యక్షులు మధుబాబు



ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు చలంబాబు



ఏపియూడబ్ల్యుజె నంద్యాల జిల్లా కమిటీ అధ్వర్యంలో మంత్రి ఫరూక్‌ను సన్మానిస్తున్న దృశ్యం

# రామచంద్ర నగర్ పాఠశాలలోని తరగతులు మార్చరాదు

- కి.మీ.,, దూరం అవుతోంది..
- ట్రాఫిక్ సమస్యతో విద్యార్థులకు ఇబ్బందులు
- పేద విద్యార్థులకు విద్య అవకాశం కల్పించాలి



మాట్లాడుతున్న ఎంపిటీసీ , టీడీపీ నాయకులు

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రామచంద్ర నగర్‌లో ఉన్న ప్రాథమిక పాఠశాలలోని మూడు, నాలుగు,ఐదు తరగతులను సంత మార్కెట్లో ఉన్న ప్రాథమిక పాఠశాలకు మారిస్తే ఇక్కడి విద్యార్థులు ఇబ్బందులకు గురవుతారని మంత్రాలయం ఎంపిటీసీ వెంకటేష్, టీడీపీ టౌన్ ప్రెసిడెంట్ వరదరాజు, టీడీపీ నాయకులు రాజన్నలు పేర్కొన్నారు. మంగళవారం విలేకరులతో వారు మాట్లాడుతూ, రామ చంద్ర నగర్‌లో ఉన్న ప్రాథమిక పాఠశాల తరగతులు మారిస్తే విద్యకు దూరమయ్యే అవకాశం ఉందన్నారు. సుమారు ఇక్కడ నుంచి అక్కడికి వెళ్లాలంటే కి.మీ., దూరం అవుతుందని అవేదన వ్యక్తం చేశారు. అలాగే పాఠశాలకు వెళ్లాలంటే ట్రాఫిక్ సమస్య అధికంగా ఉంటుందని విద్యార్థులకు ఏమైనా జరిగితే వారి పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఎంఈఓ మొహినుద్దీన్ పాఠశాలలు, తరగతులు మార్చడానికి అనుకూలంగా ఉన్నారని, ఎందుకు ముందున్నారో తమకు అర్థం కావడం లేదన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడ ఇక్కడే తమ పిల్లలకు చదువుకునేందుకు అవకాశం కల్పించాలన్నారు. ఈ పాఠశాలలో తరగతి గదులు అందరికి సరిపోతాయని వారు తెలిపారు. ఈ పాఠశాలలోనే తరగతులు నిర్వహించాలని, తరగతులు మారుస్తామంటే ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. పాఠశాల లోని తరగతులు మార్చకూడదని, స్కూలు కమిటీ కూడ తీర్మానం చేసిందని వారు తెలిపారు. ఎంఈఓ తప్పకుండా మారుస్తా మంటే విద్యార్థులు తల్లిదండ్రులతో కలిసి పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

# పదవీ విరమణ ప్రతి ఉద్యోగికి సహజం – టీడీపీ యువ నాయకులు



పదవి విరమణ ఉద్యోగిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** పదవి విరమణ ప్రతి ఉద్యోగికి సహజమని మంత్రాలయం నియోజకవర్గం టీడీపీ యువ నాయకులు రామ కృష్ణారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న సాతర్ల రామాంజనేయులు పదవి విరమణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనదని విద్యార్థులను దేశ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో కీలకమైందన్నారు. అనంతరం పదవి విరమణ ఉద్యోగికి శాలువ కప్పి మాలలు వేసి బహుమతి ఇచ్చి సత్కరించారు. అనంతరం ఎంఈఓ రాగన్న ఖాజా మొహీనుద్దీన్, రామాంజనేయులుకు శాలువ కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం భోజరాజు సుగురు హెచ్ఎం లచ్చప్ప, ఉపాధ్యాయులు రవీంద్ర, రాఘవన్ రాజశేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం పై యువతరం శ్రమ ప్రేరణదాయకం



**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** ప్రకృతి వ్యవసాయంపై యువతరం చేసిన శ్రమ ప్రేరణ దాయకమని డిపిఎం చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని సోమయాజుల పల్లిలో ఫార్మింగ్ విధానంలో సాగు చేసిన ఇంటర్న్ ఫీల్డ్‌ను కర్నూలు జిల్లా ఆర్‌వైఎస్ఎస్ డిపిఎం చంద్రశేఖర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్తిగా రాళ్లతో నిండిన 60సెంట్లు భూమిలో ఏటీఎం ఎనీ టైం మనీ మోడల్ ద్వారా తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం పొందేవిధంగా సాగు నిర్వహించారని వెంకటేష్, కార్తీక్, ప్రదీప్ అనే ఇంటర్నర్స్ పలు పంటల విధానాన్ని అనుసరిస్తూ పూర్తి నిబద్ధతతో సాగు నిర్వహించడంతో మంచి ఫలితాలు సాధించారని సంతోషం వ్యక్తం చేస్తూ యువతరం ఇలాంటి ప్రాక్టికల్ పనులు ప్రకృతి వ్యవసాయంపై విశ్వాసాన్ని పెంచుతాయన్నారు. అనంతరం సోమయాజుల పల్లె రైతు భరోసా కేంద్రంలో ఇంటర్నేషనల్ అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌వైఎస్ఎస్ జూనియర్ పిఈ సందీప్, మార్కెటింగ్ అండ్ సర్టిఫికేషన్ మల్లికార్జున, మోడల్ మండల ఎంఎంటీఎల్ వంశీలు ఇంటర్న్ అభినందించారు. కార్యక్రమంలో స్థానిక రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# డీఎస్సీ విడుదల హర్షణీయం

## మాజీ మండల అధ్యక్షులు వంగాల శ్రీనివాస్ రెడ్డి



**గడివేముల మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయడం హర్షనీయమని, ఉపాధ్యాయ ఉద్యోగుల భర్తీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పితామహుడు లాంటి వ్యక్తి అని టిడిపి సీనియర్ నాయకులు మాజీ మండల అధ్యక్షులు వంగాల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెగా డీఎస్సీ విడుదల చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కు, ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి కు కృతజ్ఞతలు తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం లో మెగా డీఎస్సీ పేరుతో దగా చేశారని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం డీఎస్సీ నోటిఫికేషన్ ను విడుదల చేసిందని తెలిపారు. నారా లోకేష్ చేపట్టిన యువ గళం పాదయాత్రలో మెగా డీఎస్సీ తో టీచర్ల నియామకం చేపడతామని నారా లోకేష్ హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ను నిలబెట్టుకుని16,347 ఉపాధ్యాయ పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేయడం హర్షనీయమని టిడిపి సీనియర్ నాయకులు మాజీ మండలాధ్యక్షులు వంగాల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

# 240 లీటర్ల నాటుసారా స్వాధీనం

## డోన్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ సిఐ బి.వరలక్ష్మి



నాటుసారాను స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ పోలీసులు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** నంద్యాల జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి ఎస్.రవికుమార్ ఆదేశాల మేరకు మంగళవారం డోన్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ పరిధిలోని ప్యాపిలి మండలం, అలేబాద్‌తాండాలో నిర్వహించిన దాడులలో 240 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసి సీజ్ చేశామని, అదేవిధంగా నాటుసారాకు వినియోగించే బెలం ఊటను ద్వంసం చేసినట్లు డోన్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ సిఐ బి.వరలక్ష్మి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అలేబాద్‌తాండ గ్రామంలో నిర్వహించిన దాడులలో గ్రామానికి చెందిన కట్రావత్ రమేష్‌నాయక్ అనే వ్యక్తి నాటుసారాను విక్రయిస్తుండగా అతన్ని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుండి 240 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నామన్నారు. అదేవిధంగా గ్రామ సమీపంలోని కొండల్లో నాటుసారాకు వినియోగించే 600 లీటర్ల బెల్లంఊటను ద్వంసం చేసినట్లు తెలిపారు. ఈ దాడులలో ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఎస్సై ఓ.సోమశేఖర్ రావు, దౌలత్‌ఖాన్, హెడ్ కానిస్టేబుల్ కె.నాగరాజు, సుధాకర్‌రెడ్డి, కానిస్టేబుల్ గోపాల్‌సింగ్, బషీర్‌లు పాల్గొన్నారు.

# పన్ను వసూళ్లకు ప్రత్యేక యాక్షన్ ప్లాన్



**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్ :** ఆస్తి పన్ను, తాగునీటి కొళాయి చార్జీల వసూళ్లకు ప్రత్యేక యాక్షన్ ప్లాన్ అమలు చేస్తున్నట్లు నగరపాలక అదనపు కమీషనర్ ఆర్‌జీవి కృష్ణ తెలిపారు. మంగళవారం నగరపాలక కార్యాలయంలో అశోక ఉమెన్స్ కాలేజ్ యాజమాన్యం రూ.12.64లక్షలు, ఏపి స్టేట్ వేర్ హౌస్‌కార్యాలయ అధికారులు రూ.6.71లక్షల ఆస్తి పన్నులను అదనపు కమీషనర్‌కి అందచేశారు. ఈ సందర్భంగా అదనపు కమీషనర్ మాట్లాడుతూ మొండి బకాయిలతో పాటు ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఆస్తి పన్ను ముందస్తు చెల్లింపులపై వర్తింపచేస్తున్న 5శాతం రాయితీ, బకాయి వడ్డీలపై 50శాతం మాఫీలను పన్నుదారులు సద్వినియోగం చేసుకునేవిధంగా అధికార యంత్రాంగంతో ప్రత్యేక యాక్షన్ ప్లాన్ అమలు చేస్తున్నా మన్నారు. అపార్ట్‌మెంట్‌ల వారిగా మొండి బకాయిదారుల వారిగా ప్రత్యేక అధికారులను నియమించి పన్ను వసూళ్లకు చర్యలు తీసుకుంటున్నామ న్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.13.77కోట్లు ఆస్తి పన్ను వసూలైందని గత ఏడాదితో పోల్చుకుంటే 19శాతం మెరుగ్గా పన్నులు వసూలైనట్లు వెల్లడించారు. పన్నుదారులు సైతం రాయితీలను వినియోగించుకుని ఈ నెల 30లోపు పన్నులు చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఓ జునైద్, ఆర్‌ఐ మన్సూర్, స్పెషల్ ఆఫీసర్ ఖలీల్, నూర్ అహ్మద్ పాల్గొన్నారు.

# ఉరి వేసుకొని భక్తుడు ఆత్మహత్య



మృతదేహాన్ని పరిశీలిస్తున్న మహానంది ఎస్ఐ

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది క్షేత్ర పరిధిలోని వెనుక భాగంలో ఉన్న వాటర్ ట్యాంక్ వద్ద భక్తుడు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు మహానంది ఎస్ఐ రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన తెలిపిన వివరాల మేరకు.. తెలంగాణా రాష్ట్రం సిద్ధిపేట జిల్లా మోరుదొడ్డి మండలం మల్లుపల్లి గ్రామానికి చెందిన బోజ రాజు (38) అనే వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డారని అన్నారు. మృతుడు తన స్నేహితులతో కలిసి తీర్థయాత్రలు తిరుగుతున్నారని అన్నారు. కేబుల్ ఆపరేటర్‌గా పని చేసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. మృతుడు ఆత్మహత్యకు గల కారణాలు ఏవరికీ తెలియరాలేదని అన్నారు. మృతుడికి భార్య సుమలత, ఒక పాప, ఒక బాబు ఉన్నట్లు స్నేహితుల ద్వారా తెలిసిందని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని అన్నారు.

# అన్నక్యాంటీన్ల వద్ద అపరిశుభ్రంగా ఉంచరాదు




అన్న క్యాంటీన్‌ను పరిశీలిస్తున్న కమీషనర్

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్ :** నగరంలోని అన్న క్యాంటీన్ల వద్ద అపరిశుభ్ర వాతావరణం ఉండరాదని నగరపాలక కమీషనర్ యస్ రవీంద్రబాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన పాత బస్టాండ్‌లోని అన్నక్యాంటీన్‌ను పరిశీలించారు. ఈ సం దర్బంగా ఆయన మాట్లాడుతూ అన్న క్యాంటీన్లలో తప్పనిసరిగా నాణ్య త ప్రమాణాలు పాటించాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. మెనూ ప్రకారం భోజనం అందించాలని, అన్న క్యాంటీ న్లను పర్యవేక్షించేందుకు ప్రత్యేక నోడల్ అధికారిని నియమించామని పేర్కొన్నారు. అంతకుముందు ఆయన ఛత్రీబాగ్, పాతబస్తీ, ఎన్‌ఆర్‌పేట తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు.

# ఆవుల మందపై పెద్దపులి దాడి – ఆవు మృతి



పెద్దపులి దాడిలో మృతి చెందిన ఆవు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** ఆవుల మందపై పెద్దపులి దాడి చేయగా ఆవు మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని నల్లకాల్వ గ్రామానికి చెందిన పశువుల కాపరి రాత్రివేళ ఓ రైతుకు చెందిన పొలంలో ఆవులను ఆపుకొని కట్టివేశాడు. అయితే మంగళవారం తెల్లవారు జామున అకస్మాత్తుగా కట్టివేసిన ఆవుల మందపై పెద్దపులి దాడి చేసింది. పెద్దపులి దాడిని గమనించిన అక్కడే ఉన్న పశువుల కాపరులు పెద్దగ కేకలు వేయడంతో పెద్దపులి అడవిలోకి పారిపోయింది. పెద్దపులి దాడి చేయడంతో ఒక ఆవు మృతి చెందింది. ఇదిలా ఉంటే తన తల్లి మృతి చెందిందని తెలియక ఆవు దూడ పాలకోసం ఆరాటపడుతూ పాలుతాగేందకు ప్రయత్నించే తీరు చూపరులను కలిచివేసింది.



మృతి చెందిన ఆవు వద్ద పాలు తాగేందుకు ప్రయత్నిస్తున్న లేగదూడ

## ముత్యాలపాడులో పరిశుద్ధ జన్మోత్సవ

# 2వ పున:నిర్మాణ ప్రతిష్ఠ

### (దొరల తిరుణాల)



- 173 సంవత్సరాల చరిత్ర కలిగిన పరిశుద్ధ జన్మోత్సవ దేవాలయం..
- ముత్యాలపాడు చర్చ్

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** మండలంలోని ముత్యాలపాడు గ్రామంలో ఈనెల 24,25,26 తేదీలలో పరిశుద్ధ జన్మోత్సవఆలయం పునః నిర్మాణ ప్రతిష్ట ( దొరల తిరుణాల ) జరుగుతుంది ఈ పరిశుద్ధ జన్మోత్సవ మొదట ఎస్ పి జి ఉమ్మడి కర్నూలు జిల్లాలో మొదటి మిషనరీ సెంటర్ స్థాపన 1852 స్థాపించడం జరిగింది.ఈ చర్చికీ పునాది27-09 1884 వేశారు. అప్పట్లో ప్రతిష్ట దినం డిసెంబర్ తొమ్మిదో తారీఖున1893 అప్పటి మద్రాసు అధ్యక్ష ఖండపుది. రైట్. రెవ పెడ్రిక్ జెల్ బిషప్ చేతుల మీదుగా ప్రతిష్ట దినం జరిగింది. ముత్యాల పా డుకు మిషనరీగా వచ్చిన రెవరెండ్ డిండి షెఫర్డ్ డీనరీ చైర్మన్, మిషనరీగా ముత్యాలపా డులో ఆధ్యాత్మిక సేవలు, విద్య వైద్య సామా జిక సేవలను ప్రారంభించడం జరిగింది. నేటికీ 173 సంవత్సరాలు పూర్తి కావడంతో ఇప్పటి నంద్యాల డయాసిస్ బిషప్ రైట్ రెవరెండ్ జార్జి కొర్నేలీ గారిచే2వ పరిశుద్ధ జన్మోత్సవ ప్రతిష్టా వార్షికోత్సవం నిర్వహించ బడతాయని చర్చి ఫాదర్ రెవరెండ్ రామనా థుల ఆడమ్ ఇమ్మానియేల్ సంజీవరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా 24,25,26 ప్రత్యేక ఆరాధనతో పరిశుద్ధ జన్మోత్సవ2వ ప్రతిష్ట ఆరాధనలు(దొరలతిరుణాల) జరుగుతుందన్నారు ఈనెల 24 తేదీన బైబిల్ గ్రంథం లోని పంచకాండము లో ఉదయం 10 గంటలకు బైబిల్ పరీక్ష నిర్వహించబ డుతుంది. ఈనెల 25న న్యూ క్యాట గిరి వృషభరాశల కు బండలాగుడు పోటీలు నిర్వ హించబడతాయి. ఇదే రోజు సాయంత్రం 6 గంటలకు దొరల తిరుణాల తో పాటు పరిశుద్ధ జన్మోత్సవ2వ పునః నిర్మాణ ప్రతిష్ట సిద్ధపాటు ఆరాధనలు జరుగుతా యి అన్నారు. ఈ గ్రామము, ఈ దేవాలయం 1852 క్రైస్తవ సేవ ప్రారంభమై 173 సంవత్సరాల క్రిందట దారి తెన్ను, దిక్కు దేశా లేని అటవీ ప్రాంతంలో ఉన్న ఒక కు గ్రామం ముత్యాలపాడు. ఈ స్థలం నంద్యాల అధ్యక్ష మండలంనకు జన్మస్థానం అయింది. ఏ వసతికి నోచుకోని ఈ గ్రామమునకు ఇంగ్లాండ్ దేశంనకు చెందిన రెవరెండ్ డిండి షెప్పర్డ్ దొర దేవుని ఆత్మ చేత ప్రేరేపింపబడి నడిపింప బడిక్రైస్త వ మిషనరీగా ఆంధ్ర ప్రదేశ్‌లోని అప్పటికర్నూలు జిల్లా, చాగలమర్రి మండ లం, ముత్యాలపాడు గ్రామంలో రెవరెండ్ డిండి షెఫర్డ్ దొర1877 నవంబర్ మాసంలో దైవ సేవను ప్రారంభించారు. దేవుని సేవను ప్రారంభిం చిన నాటికి ఆయనకు 22 సంవత్సరాలు మాత్రమే, ఆయన సేవ ఫలితంగా27-11-1884లొ ముత్యాలపా డులో దేవుని మహిమార్థమై పరిశుద్ధ జన్మోత్సవ ఆలయము అనే నామమున మహా గొప్ప దేవాలయం కట్టుటకై అప్పటి మద్రాసు అధ్యక్ష ఖండపు బిషప్ ది రైట్ రెవరెండ్ ఫెడ్రిక్ జల్ చెపు నాది రాయి వేయడింది. సుమా రు తొమ్మిది సంవత్సరాలు సంవత్సరాలు చర్చి నిర్మాణం చేపట్టి 1893 డిసెంబర్ నెల 9వ తేదీన అప్పటి మద్రాసు బిషప్ ది. రైట్ రెవరెండ్ పెట్రిక్ జల్ చేతుల మీదుగా ప్రతిష్ట చేయడం జరిగింద న్నారు. ఇప్పుడు ఎస్పీజీ హై స్కూల్ గా పిలవబడే హై స్కూల్ లోనే డిండి షెఫర్డ్ దొర అప్పట్లోనివాసం ఉన్నాడు. దిండి షేప్పర్డ్ దొర 35 సేవ చేసి ఈ ప్రాంతమును విద్యా వైద్యం ఆధ్యాత్మికత వైద్య కేంద్రంగా మార్చి 09-01-1912 ప్రభువు నందు నిద్రించాడు. ఈయన ముత్యాలపాడు లోనే సమాధి చేయడం జరిగింది. అనంతరం నంద్యాల అధ్యక్షులు ఖండం అధ్యక్షతన ఈ దేవాలయంలో ఆధ్యాత్మికత సేవలు నిర్వ హిస్తూ ఆనాటి నుండి ఈ మాసంలోదొరల తిరుణాలను జరుపుతూ, అప్పటి ఆ చర్చి డీనరి చైర్మన్ రామనాథుల అబ్రహం జరిగించిన తర్వాత 1996లో రెవరెండ్ కనకరాజు చేయగా ప్రస్తుతము రెవరెండ్ రామనాథుల ఆడం ఇమ్మానియేల్ సంజీవరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడంజరుగుతుంది.కావున మండలంలోని, నంద్యాల అధ్యక్ష కండపు ఎస్పీజీ(సిఎస్ఐ ) సంఘాలన్నీ ఈ ఆలయ పునర్నిర్మాణంలో పాల్గొని దేవుని మహిమ పరు స్తూ మలోనే మొట్టమొదటగా ముత్యాలపాడు లో ప్రతిష్ట చేయడం జరిగింది. ఆనాటి నుండి నేటి వరకు చర్చిలో ఆరాధనలుజరుగుతున్నాయి. నేటికీ 173 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం జరిగిందని చర్చి ఫాదర్ రెవరెండ్ రెవరెండ్ రామనాథుల ఆడమ్ ఇమ్మానియేల్ సంజీవ్ రాజు తెలిపారు. ఈ ఎస్పీజీ హై స్కూల్లో ఎంతోమంది కులమతాలకు అతీతంగా విద్యను అభ్యసించిన వారు దేశంలోనే ప్రవీణులయ్యారు. ఈ ఆలయం కూడా ఎందరో కుల మతాలు వ్యత్యాసాలు లేకుండా దర్శించి ప్రార్థించారు. ఈ చర్చికి దేశ విదేశా ల నుండి వచ్చి దర్శించి ప్రార్థించుకోవడం ప్రత్యేకత. సుమారు 173 సంవత్సరాల క్రితం నిర్మించిన ఆలయానికి రెండవ పునర్నిర్మానాన్ని చేపట్టి 25-4-2025 రెండవ పున:నిర్మానం ప్రతిష్ట ఆరాధన( దొరల తిరుణాలను ) భక్తిశ్రద్ధలతో చేద్దామని పిలుపునిచ్చారు.

# గ్రామాల్లో త్రాగునీటి సమస్య లేకుండా చూడాలి

### – ఎంపిపి గిరిజమ్మ



సమావేశంలో మాట్లాడుతున్న అధికారి

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** మండలంలోని గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చూడాలని ఎంపిపి గిరిజమ్మ అధికారులకు సూచించారు. మంత్రాలయం ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ రాధ ఆధ్వర్యంలో మండల మీట్ జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా గిరిజమ్మ పాల్గొన్నారు. ముందుగా వివిధ శాఖ అధికారులు సమావేశంలో మాట్లాడుతూ, పంచాయతీరాజ్ ఎఈ మల్లయ్య మాట్లాడుతూ, రెండవ పేజీ కింద ఒక్క కోటి 35లక్షల సిమెంట్ రోడ్లు మంజూరైనట్లు తెలిపారు. పంచాయతీ రాజ్ వెంకటరమణ మాట్లాడుతూ, గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా ముదంగా ఎస్ఎస్ ట్యాంకుల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఎక్కడైనా చిన్న చిన్న మరమ్మత్తులు ఉన్న మోటార్లకు పైపులైన్లకు చేస్తామన్నారు. అనంతరం కల్లుదేవకుంట గ్రామంలో రెండు రోజులుగా నీటి సరఫరా కావడం లేదని తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద వేసిన సిమెంట్ రోడ్డు వల్ల మైదానంలోనే నీరు ఆగివిద్యార్థులకు ఇబ్బంది కలుగుతుందని మంత్రాలయం ఎంపిటీసీ వెంకటేష్ తెలిపారు. గ్రామాల్లో ఎవరైనా గృహాలను నిర్మించుకునేవారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. జెడ్పినిధుల కింద 17లక్షలు మంజూరైందని నిధులను మచ్చుమర్రి, కాగ్గల్, గ్రామాల్లో అంగన్‌వాడి సెంటర్లను నిర్మించడానికి మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు విశ్వనాథ్‌రెడ్డి, వైస్ ఎంపిపిలు సింధు ప్రియ, పులికుక్క రాఘవేంద్ర, పంచాయతీ రాజ్, మల్లయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ఈ వెంకటరమణ, ఏపిఎం రాజశేఖర్, ఏపిఓ భక్తవత్సలం, ఎంఈఓ మొహినుద్దీన్, రెవిన్యూ ఎస్ఏ జనార్ధన్‌రెడ్డి, వర్క్ ఇన్స్‌పెక్టర్ సురేష్ , సర్పంచులు భీమయ్య,, ముక్కరన్న, అంజిని, ఎంపిటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకుందాం




మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయులు భాస్కర్

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకుందామని, భూమిపై ఉన్న ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉంటారని ప్రధానోపాధ్యాయులు భాస్కర్, యువ స్పందన సొసైటీ ఉపాధ్యక్షులు లక్ష్మన్న పేర్కొన్నారు. మంగళవారం పత్తికొండ మండల పరిధిలోని దూదేకొండ గ్రామంలో ఉన్న ఎంపిపి స్కూలులో యువ స్పందన సొసైటీ ఆధ్వర్యంలో ధరిత్రీ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రస్తుతం ఈ భూమిలో ప్లాస్టిక్, వాహనాల కాలుష్యం వల్ల భూమి వేడెక్కి వాతావరణంలో మార్పులు వస్తున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి మొక్కలను పెంచాలని సూచించారు. అనంతరం పాఠశాల ఆవరణంలో పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కృష్ణుడు, హుసేన్, శంకరప్ప, రహీం, యువ స్పందన సహాయ కార్యదర్శి గిరీష్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటండి.. పర్యావరణాన్ని పరిరక్షించండి




మాట్లాడుతున్న హెచ్ఎం వెంకటసుబ్బారెడ్డి

**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** మొక్కలు నాటడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మనం దరిపై ఉందని పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం వెంకటసుబ్బారెడ్డి అన్నారు. ధరిత్రీ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం స్థానిక పాఠశాల నందు హెచ్ఎం వెంకటసుబ్బారెడ్డి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వం 70శాతం నీరు, 30శాత భూమి ఆక్రమించిందని, నేడు పరిశ్రమల నుండి వెలువడే కలుషిత రసాయనాల వలన వెలువడే కార్బన్‌డైఆక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్, ఫ్లోరో హైడ్రో కార్బన్ లాంటి విషవాయువులు వాతావరణంను కలుషితం చేసి ఓజోన్ పొరను తూట్లు పొడిచి, అతినీలలోహిత కిరణాలు ప్రసరించడం ద్వారా భూమి వేడెక్కడం జరుగుతుందన్నారు. కావున ప్రతి ఒక్కరం మొక్కలు నాటి భూమిని రక్షించు కుందామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు వెంకటరమణ, సుబ్బారెడ్డి, వెంకటలక్ష్మి, బాబు, రాధ, లక్ష్మికాంతరెడ్డి, మద్దిలేటి, సుబ్బరాయుడు, రఘునాథ్, ఎస్తేర మ్మ, మధుసూదన్‌రెడ్డి, సుభాన్, శ్రీనివాసులు, శివన్న, ఆదినారాయణ, రమేష్, భాను ప్రకాశ్‌రెడ్డి, భారతి, మునిరాజు, ప్రసాద్‌రావు, మహేష్, అల్లిపీరా, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో మెరిసిన ఆణిముత్యాలు



కప్పట్రాళ్ల చెన్నకేశవ



కప్పట్రాళ్ల చెన్నకేశవ



వడ్డే నేహా

**పత్తికొండ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో మంగళవారం ఇంటర్ ఫలితాలు వెలువడ్డాయి పత్తికొండ పట్టణానికి చెందిన అబ్బాయి, అమ్మాయి ఇద్దరు ఇంటర్మీడియట్ లో అత్యధిక మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారు పత్తికొండ ప్రాంతానికి చెందిన ఉపాధ్యాయురాలు, కళ్యాణి, రమేష్ దంపతుల కుమారుడు కప్పట్రాళ్ల చెన్నకేశవ 1000 మార్కులకు గాను 991 అత్యధిక మార్కులు సాధించారు హైదరాబాద్ శ్రీ చైతన్య కళాశాలలో ఇంటర్మీడియట్ చదివారు అలాగే పత్తికొండ పట్టణానికి చెందిన వడ్డే రాజగోపాల్, అనిత దంపతుల కుమార్తె వడ్డే నేహా ఇంటర్ బైపీసీలో 1000 మార్కులకు గాను 990 అత్యధిక మార్కులు సాధించారు హైదరాబాద్ ప్రైవేట్ కళాశాలలో చదివి అత్యధిక మార్కులు సాధించారు పత్తికొండ ప్రాంతానికి చెందిన ఇద్దరు విద్యార్థులు ఇంటర్మీడియట్లో అత్యధిక మార్కులు సాధించడంతో వారిని పలువురు అభినందించారు.

## సంప్రదాయ ఇంధన వనరుల వాడకం తగ్గించాలి




**కల్లూరు, మేజర్‌న్యూస్ :** సంప్రదాయ ఇంధన వనరుల వాడకం తగ్గించాలని సెట్కూరు సిఈఓ, జిల్లా యువజన సంక్షేమ అధికారి డా. కె. వేణుగోపాల్ అన్నారు. ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా జిల్లా యువజన సంక్షేమ శాఖ, సెట్కూరు కర్నూలు వారి ఆద్వర్యంలో శ్రీ హరి అగ్రికల్చర్ అండ్ పాలిటెక్నిక్ కాలేజీ, పసుపుల గ్రామంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సునీత, సెట్కూరు సూపరింటెండెంట్ శ్యామ్,విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలుగు నాటక రంగానికి జీవంపోస్తాం

**– ఏపి నాటక అకాడమీ అధ్యక్షుడు గుమ్మడి గోపాలకృష్ణ**



**కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదిన వజ్రోత్సవ కార్యక్రమాల్లో భాగంగా మూడోరోజు మంగళవారం టీజీవి కళాక్షేత్రంలో శ్రీకృష్ణ కమల పాలిక పద్య నాటకాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపి నాటక అకాడమీ అధ్యక్షుడు గుమ్మడి గోపాలకృష్ణ హాజరయ్యారు. కార్యక్రమానికి పత్తి ఓబులయ్య స్వాగతం పలికారు. అంతర్జాతీయ నటుడుగా పేరొందిన గుమ్మడి గోపాలకృష్ణ రెండోసారి నాటక అకాడమీ చైర్మన్ పదవి చేపట్టడం కళాకారులకు ఓ వరం లాంటిదన్నారు. అనంతరం సిఎం చంద్రబాబు చిత్రపటానికి గుమ్మడి క్షీరాభిషేకం చేశారు. జ్యోతి ప్రజ్వళన తర్వాత కళాకారులు కె బాల వెంకటేశ్వర్లు, శ్రీనివాసరెడ్డి, సంఘు ఆంజనేయులు, పి రాజారత్నం, చిదంబరెడ్డి, సురబి ప్రభావతి, హసీనా కళాకారులను సత్కరించడంతో పాటు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కందుకూరి అవార్డు గ్రహీతలు ఎమ్మార్ రాధిక మంజులను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 100రోజుల సాంస్కృతి ప్రదర్శనలకు శ్రీకారం చుడుతున్నామని తెలిపారు. నాటకరంగం కళాకారులకు పోషణ కల్పించే విధంగా తీర్చిదిద్దామన్నారు. ఒక ప్రైవేటు సంస్థ వారు వారం రోజుల పాటు చంద్రబాబు జన్మదిన వారోత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. శ్రీకృష్ణ కమలపాలిక పల్లేటి లక్ష్మి కులశేఖర్ రచించిన పత్తి ఓబులయ్య దర్శకత్వం వహించిన పద్య నాటకం శ్రీ కృష్ణ కమలపాలిక ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. అనేక డైలాగులకు ప్రేక్షకులు స్పందించి కరతాల ధ్వనులు చేశారు.

**గుమ్మడి గోపాలకృష్ణను సత్కరించిన టీజీ వెంకటేష్, బివి రెడ్డి :** నాటకరంగ అధ్యక్షులుగా రెండోసారి బాధ్యతలు చేపట్టిన గుమ్మడి గోపాలకృష్ణ కర్నూలు వచ్చిన సందర్భంగా మాజీ రాజ్యసబ సభ్యులు టీజీ వెంకటేష్ తన కార్యాలయంలో ఆయన అభినందిస్తూ సత్కరించారు. అలాగే మాజీ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బివీ రెడ్డి, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఇల్లూరి లక్ష్మయ్యలు ఆయనకు సత్కారం చేసి అభినందించారు. నాటక రంగం అభివృద్ధి చెందుతుందని వారు ఆశించారు.

# క్రీడలు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి

**– కర్నూలు ఏఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్**

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** పోలీసు సిబ్బందికి క్రీడలు, వ్యాయామం ఎంతో అవసరమని, క్రీడలు వారి శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయని కర్నూలు ఏఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ పేర్కొన్నారు. నగరంలోని ఔట్‌డోర్ స్టేడియంలో కర్నూలు రేంజ్ పోలీసులకు జరిగే క్రీడాపోటీలను ఏఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలు రేంజ్



డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆద్వర్యంలో ఈ క్రీడల పోటీల్లో పాల్గొనడానికి ఆసక్తి ఉన్న పోలీసు సిబ్బందికి అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా కర్నూలు (కర్నూలు, కడప, నంద్యాల, అన్నమయ్య జిల్లాలు) రేంజ్ పోలీసులకు నగరంలోని ఔట్‌డోర్ స్టేడియంలో క్రీడల పోటీలు జరుగుతున్నాయని ఈ క్రీడల పోటీల ఎంపిక మూడురోజుల పాటు జరుగనున్నాయని తెలిపారు. ఫుట్‌బాల్, వాలీబాల్, క్రికెట్, కబడ్డీ, హ్యాండ్ బాల్, రన్నింగ్, షటిల్, లాంగ్ జంప్, బాస్కట్ బాల్ వివిధ క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ క్రీడా పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేయబడతారని తెలిపారు. కార్యక్రమంలో ఏఆర్ డివిఎస్పీ భాస్కర్‌రావు, ఆర్‌ఐలు, కర్నూలు, నంద్యాల, కడప, అన్నమయ్య జిల్లాల పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సైబర్ నేరగాళ్ళ పట్ల అప్రమత్తంగా ఉండండి : సిఐ వెంకటరామిరెడ్డి



గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న సిఐ వెంకటరామిరెడ్డి

**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** కొందరు మోసగాళ్ళు ఖాతాలలో ఉన్న డబ్బులను మాయం చేయడానికి ఫోన్‌ల ద్వారా మీ ఖాతా నిలిపివేయడం జరిగింది, మీపై కేసులు ఉన్నాయనీ, మీరు డబ్బులు ఇస్తే వాటిని సరిచేస్తామంటూ మాయమాటలు చెప్పి డబ్బులను మాయం చేస్తుంటారని, అలాంటి సైబర్ నేరగాళ్ళ ఉచ్చులో పడకుండా అప్రమత్తంగా ఉండాలని ప్యాపిలి సిఐ వెంకటరామిరెడ్డి సూచించారు. మండల పరిధిలోని కలచట్ల గ్రామంలో మంగళవారం గ్రామస్తులకు సైబర్ నేరాల గురించి, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ళ ఉచ్చులో పడి ఖాతాలను ఖాళీ చేసుకోకూడదని, ఏవైనా అనుమానాలు ఉంటే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. అలాగే వాహనాలు నడిపే సమయంలో జాగ్రత్తగా ఉండాలని, పట్టణాలలో వాహనాలు నడిపే సమయంలో ట్రాఫిక్ నియమాలను పాటించాలని, ప్రతి ఒక్క వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్స్, బండి ఆర్‌సి వంటివి తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. అలాగే ఇంటిలోని చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని, వారు ఏదైనా ప్రమాదం చేసినప్పుడు తల్లిదండ్రులదే బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. మైనర్లు సైతం వాహనాలు నడపకూడదనీ, ట్రిపుల్ రైడింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగంగా వాహనాలను నడపడం, ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ వాహనాలను అడ్డగోలుగా నడపడం వంటివి చేస్తే అలాంటి వారు శిక్షార్హులేనన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మధుసూదన్, పోలీసు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నాటుసారా స్థావరాల పై విస్తృత దాడులు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు మంగళవారం నగరంలోని బంగారుపేటలో నాటుసారా స్థావరాలపై 2వ పట్టణ పోలీసులు, ఎక్సైజ్ పోలీసులు కలిసి విస్తృతంగా దాడులు నిర్వహించారు. ఎక్సైజ్ అసిస్టెంట్ కమీషనర్ హనుమంతరావు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ సుధీర్‌బాబు, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రాజశేఖర్‌గౌడ్, రామకృష్ణారెడ్డి, కర్నూలు పట్టణ సిఐలు నాగరాజారావు, మన్సురుద్దీన్, నాగశేఖర్, ఎక్సైజ్ సిఐలు చంద్రహాస్, జయరాం నాయుడు, క్రిష్ణలు ఐదు బృందాలుగా ఏర్పడి దాడులు చేశారు. ఈ దాడుల్లో 65లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకుని 1350లీటర్ల నాటుసారా బెల్లం ఊటను ధ్వంసం చేసినట్లు తెలిపారు. నాటుసారా కారకులైన ఒక వ్యక్తిని ఎక్సైజ్ పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవోదయం కార్యక్రమంలో భాగంగా నాటుసారా నిర్మూలన ఆవశ్యకత గురించి మరియు నాటుసారా వలన వచ్చు అనార్థల గురించి తెలియజేస్తూ ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే నాటుసారా జోలికి వెళ్లి నాటుసారా కాసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ఇకనుండి నాటుసారా తయారీ, విక్రయాలు మానుకోవాలన్నారు.



పట్టుబడిన నాటుసారాను చూపుతున్న పోలీసులు

# ప్రతిఒక్క చిన్నారికి టీకాలు తప్పనిసరి

**– కిమ్స్ కడల్స్ హెచ్‌ఓడి, సీనియర్ కన్సల్టెంట్ నియోనాటాలజిస్ట్ డా.హెచ్.ఎ నవీద్**



**కర్నూలు, మేజర్‌న్యూస్ :** జన్మించిన శిశువు దగ్గర నుండి వయసు రీత్య ప్రతిఒక్క చిన్నారికి టీకాలు తప్పనిసరిగా వేయించాలని అప్పుడే వారు ఆరోగ్యకరమైన జీవితాన్ని ఆస్వాదిస్తారని కిమ్స్ కడల్స్ హెచ్‌ఓడి, సీనియర్ కన్సల్టెంట్ నియోనాటాలజిస్ట్ డా.హెచ్.ఎ నవీద్ అన్నారు. అంతర్జాతీయ టీకాల వారోత్సవాల సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది ఏప్రిల్‌లో అంతర్జాతీయ టీకాల వారోత్సవం నిర్వహిస్తారని, ఈ వారంరోజుల పాటు టీకాల ఔనత్యం గురించి అవగాహన కల్పిస్తారన్నారు. ఈ ఏడాది అందరికి రోగనిరోధకత మానవులకు సాధ్యమే అనే థీమ్‌తో ముందుకు వెళున్నామన్నారు. సమయానుసారంగా పిల్లలకు టీకాలు వేయించడం ద్వారా మనం వారి భవిష్యత్తును రక్షించవచ్చునన్నారు. స్మాల్ పాక్స్ లాంటి ప్రాణాంతక వ్యాధులను నిర్మూలించడం, పోలియోను చాలావరకు తగ్గించడం, మీజిల్స్, డిప్తీరియా, రేబీస్ వంటి వ్యాధుల మహమ్మారులను అడ్డుకోవడంలో టీకాలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. టీకాలపై అపోహలు వీడాలని టీకాలు సురక్షితమైనవని ఒక డాక్టర్‌గా నేను మీకు భరోసా ఇస్తున్నానన్నారు. కావున మీ పిల్లల టీకా షెడ్యూల్‌ను పరిశీలించి మరిచిపోయిన టీకాలను వెంటనే వేయించాలన్నారు. అలాగే సమాజంలో ఇతరులకు టీకాల ప్రాధాన్యతను తెలియజేయాలన్నారు.

# డిప్యూటీ డిఈఓగా రాజేంద్రప్రసాద్ బాధ్యతలు స్వీకరణ

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** కర్నూలు ఉప విద్యా శాఖ అధికారిగా ఐజి రాజేంద్రప్రసాద్ మంగళవారం కర్నూలు కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో ఉన్న డిప్యూటీ డిఈఓ చాంబర్‌లో బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఐజి రాజేంద్రప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ కర్నూలు డివిజన్ పరిధిలోని ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయుల సమన్వయంతో విద్యార్థుల సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. అనంతరం డిఈఓ శామ్యూల్ పాల్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు.



# విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా జూటూరు రవి నియామకం





**కర్నూలు, మేజర్ న్యూస్ :** జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా కర్నూలుకు చెందిన జూటూరు రవి నియమితులయ్యారు. తెలుగుదేశం పార్టీ అనుబంధ విభాగమైన తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఉంటూ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆయనకు ఈ కమిటీలో సభ్యునిగా చోటు దక్కింది. ఈ మేరకు విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కొత్త కమిటీని ప్రకటిస్తూ జిల్లా కలెక్టర్ మరియు కమిటీ చైర్మన్ పి.రంజిత్ బాషా ఉత్తర్వులు జారీ చేశారు. కొత్త కమిటీ రెండేళ్ల పాటు ఉంటుంది. కమిటీలో స్థానం దక్కించుకున్న జూటూరు రవి మాట్లాడుతూ తనపై పెట్టిన నమ్మకాన్ని వొమ్ము చేయకుండా పనిచేస్తానని పేర్కొన్నారు. తనను అన్నివిధాలుగా ప్రోత్సహించిన రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్‌కు.. ఆయన కృతజ్నతలు తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూనే ఉంటానని చెప్పారు.

# జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్‌గా మధునాయక్

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** కర్నూలు జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్‌గా కాట్రవత్ మధునాయక్ మంగళవారం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మధు నాయక్ మాట్లాడుతూ తనను జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్‌గా ఎన్నుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. తనకు ఈ అవకాశం కల్పించిన పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి, గౌరు వెంకటరెడ్డిలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



మంత్రి నారా లోకేష్‌తో విజిలన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ మధునాయక్

- రిజర్వ్ బ్యాంక్ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు ప్రచురించిన 'జస్ట్ ఏ మెర్సినరీ : నోట్స్ ఫ్రమ్ మై లైఫ్ అండ్ కెరీర్' పుస్తకంలో ఐఏఎస్ వ్యవస్థను ప్రక్షాళన చేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు.
- భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా మెగాస్టార్ చిరంజీవి పద్మ విభూషణ్ పురస్కారం అందుకున్నారు.
- కేరళలోని ఆలయాల్లో దేవతామూర్తులకు సమర్పించే నైవేద్యంతో పాటు భక్తులకు ఇచ్చే ప్రసాదంలో అరలి పుష్పాలను నిషేధించారు. అరలి పువ్వుల్లో విష పూరితమైన లక్షణాలున్నాయన్న ఆందోళన నేపథ్యంలో వాటిని నిషేధించారు. అరలి ని ఎక్కువగా అలంకరణ కోసం సాగు చేస్తున్నారు. అత్యంత విషపూరితమైన ఈ మొక్క. ఆకులు, కాండం, పువ్వులు సహా అన్ని భాగాలు తీవ్రమైన విష ప్రభావం కలిగించే శక్తివంతమైన కార్డియాక్ గ్లైకోసైడ్‌ను కలిగి ఉంటుందని నిపుణులు పేర్కొంటున్నారు.
- 'కరీనా కపూర్ ఖాన్స్ ప్రెగ్నెన్సీ బైబిల్' అనే పుస్తకం రాసిన బాలీవుడ్ నటి కరీనా కపూర్‌కు మధ్యప్రదేశ్ హైకోర్టు నోటీసులు జారీ చేసింది.
- భారత ఫుట్‌బాల్ జట్టు దిగ్గజం సునీల్ ఛెత్రి కెరీర్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు.
- జమ్ము కశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370ని రద్దు చేస్తూ 2019లో కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని సమర్థిస్తూ 2023 డిసెంబరు 11న సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది.
- ప్రపంచవ్యాపంగా ఆరోగ్యవంతమైన మానవుల ఆయుః ప్రమాణాన్ని కొవిడ్-19 మహమ్మారి తగ్గించినట్లు డబ్ల్యూహెచ్‌వో తెలిపింది. ఆయుర్దాయాన్ని పెంచేందుకు పదేళ్లలో సాధించిన ప్రగతిని కేవలం రెండేళ్లలో ఈ మహమ్మారి తుడిచి పెట్టేసింది.
- హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ ఫార్మా కంపెనీ, కొవిడ్ వ్యాక్సిన్ కొవాగ్జిన్ తయారీ సంస్థ భారత్ బయోటెక్ సహ వ్యవస్థాపకులు, ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ డాక్టర్ కృష్ణ ఎల్లాకు జాన్స్ హాప్‌కిన్స్ బ్లూమ్‌బర్గ్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ నుంచి ప్రతిష్ఠాత్మక పురస్కారం 'డీన్స్ మెడల్' లభించింది.
- భారత్‌కు చెందిన 16 ఏండ్ల కామ్యా కార్తికేయన్ ఎవరెస్ట్ అధిరోహించి ఆ ఘనత సాధించిన అతిపిన్న వయస్కురాలైన భారతీయురాలిగా రికార్డులకెక్కింది.
- స్క్రిప్స్ స్పెల్లింగ్ బీ పోటీలో భారతీయ సంతతి విద్యార్థి బృహత సోమా విజేతగా నిలిచాడు.
- చెన్నైకు చెందిన స్టార్టప్ సంస్థ అగ్నికుల్ కాస్మోస్ 'అగ్నిబాణ్' రాకెట్ ప్రయోగాన్ని విజయవంతంగా నిర్వహించింది. ఈసబ్ ఆర్బిటల్ టెక్నాలజీ డెమాన్‌స్ట్రేటర్‌లో ప్రపంచంలోనే మొదటిసారిగా 3డీ ప్రింటెడ్ సెమీ-క్రయోజెనిక్ ఇంజిన్‌ను వినియోగించారు.
- గగనతలం నుంచి భూతలంపై లక్ష్యాల్ని ఛేదించగల రుద్ర క్షిపణి ప్రయోగాన్ని భారత్ విజయవంతంగా నిర్వహించింది.
- కేంద్రం పశ్చిమబెంగాల్‌లో పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ) అమలును ప్రారంభించింది.
- భారతీయ ఆర్మీ ఆఫీసర్ రాధికా సేన్‌కు కాంగోలో యూఎన్ పీస్‌కీపింగ్ మెషీన్‌లో పనిచేసినందుకు ప్రతిష్టాత్మక మిలిటరీ జెండర్ అడ్వకేట్ అవార్డును ప్రదానం చేయనున్నారు.
- సిక్కిం అసెంబ్లీ ఎన్నికల్లో అధికార సిక్కిం క్రాంతికారి మోర్చా(ఎస్‌కేఎం) 32స్థానాలకు గానూ 31 స్థానాలు కైవసం చేసుకోవటంతో ప్రస్తుత సీఎం ప్రేమ్ సింగ్ తమాంగ్ మరోసారి అధికారం చేపట్టనున్నారు.
- అరుణాచల్‌ప్రదేశ్ శాసనసభ ఎన్నికల్లో అధికార బీజేపీ 60 నియోజకవర్గాలకుగానూ 46 స్థానాల్లో విజయం సాధించింది
- లోక్‌సభ ఎన్నికల ఫలితాలలో అధికార బీజేపీ కూటమి 292సీట్లు, కాంగ్రెస్ నేతృత్వంలో ఇండియా కూటమి 234 సీట్లు సాధించాయి.
- ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి లోక్‌సభ స్థానంలో ప్రధాని నరేంద్రమోదీ వరుసగా మూడోసారి విజయం సాధించారు.
- ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో ఏర్పడిన మూడో ప్రభుత్వంలో 72 మంది కేంద్ర మంత్రులున్నారు. వీరిలో ఏడుగురు మహిళలున్నారు.
- కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన ప్రధాని మోదీ ప్రభుత్వం పేదల కోసం 3 కోట్ల ఇళ్లను నిర్మిస్తారు. ప్రధాని మోదీ నివా సంలో జరిగిన తొలి కేబినెట్ సమావే శంలో ఈ మేరకు తొలి నిర్ణయం తీసుకున్నది. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద గ్రామీణ, పట్టణాల్లో మరో మూడు కోట్ల గృహాల నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వ సహాయాన్ని మంత్రివర్గం ఆమోదించింది. బీజేపీ ప్రభుత్వం 2015-16 నుంచి ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకాన్ని అమలు చేస్తుంది. ఈ పథకం కింద అర్హులైన గ్రామీణ, పట్టణ ప్రజలకు గృహాల నిర్మాణం కోసం ఆర్థిక సహాయం అందిస్తోంది. గత పదేళ్లలో ఈ పథకం కింద పేద కుటుంబాల కోసం 4.21 కోట్ల గృహాలను నిర్మించారు.
- సిక్కిం ముఖ్యమంత్రిగా 'సిక్కిం క్రాంతికారి మోర్చా అధ్యక్షుడు ప్రేమ్‌సింగ్ తమాంగ్ ప్రమాణస్వీకారం చేశారు.








- డిస్నీ ప్లస్ హాట్‌స్టార్ సిరీస్ ది ట్రయల్ నటి నూర్ మాళవికా దాస్ (32) ఆత్మహత్యకు పాల్పడ్డారు.
- ఒడిశా తొలి ముస్లిం మహిళా ఎమ్మెల్యేగా సోఫియా ఫిర్దౌస్(32) చరిత్ర సృష్టించారు.
- సబ్-లెఫ్టినెంట్ అనామిక బీ రాజీవ్ ప్రతిష్ఠాత్మక 'గోల్డెన్ వింగ్స్'ను అందుకున్న భారత నౌకాదళంలో మెదటి మహిళా హెలికాప్టర్ పైలట్‌గా చరిత్ర సృష్టించారు.
- కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ(సీపీపీ) నేతగా సోనియా గాంధీ తిరిగి ఎన్నికయ్యారు.
- లోక్‌సభకు ఎన్నికైన 543 మంది ఎంపీల్లో సుమారు 46 శాతం మందిపై క్రిమినల్ కేసులు ఉన్నాయి.
- ప్రపంచంలోని టాప్-150 యూనివర్సిటీల్లో ఐఐటీ బాంబే, ఐఐటీ ఢిల్లీ స్థానం సంపాదించుకున్నాయి.
- 2024 లోక్‌సభ ఎన్నికల ఫలితాలలో నోటా(నన్ ఆఫ్ ది ఎబౌ)కు 63,72,220 ఓట్లు పోలైనాయి.
- ఒడిశాలో దాదాపు 24 ఏళ్ల పాటు అధికారం చెలాయించిన రాష్ట్ర ముఖ్యమంత్రి బిజూ జనతాదళ్(బీజేడీ) అధినేత నవీన్ పట్నాయక్ అధికారం కోల్పోయారు.




- భారత సైన్యం ఆయుధ, రక్షణ వ్యవస్థ స్వావలంభనలో భాగంగా దేశీయంగా తొలిసారిగా అభివృద్ధి చేసిన సూసైడ్(ఆత్మాహుతి) డ్రోన్ 'నాగాస్త్ర-1' ఆర్మీ చేతికి అందింది. నాగాస్త్ర-1ను మహారాష్ట్ర నాగ్‌పూర్‌లోని సోలార్ ఇండస్ట్రీస్ కంపెనీ అభివృద్ధి చేసింది.'నాగాస్త్ర-1' బరువు బరువు- 9 కిలోలు, 1 కిలో పేలుడు పదార్థాలు మోసుకెళ్లే సామర్థ్యంగల దీని పరిధి- 15-30 కిలోమీటర్లు.
- ఒడిశా తొలి బీజేపీ సీఎంగా మోహన్ చరణ్ మాఝీ ప్రమాణ స్వీకారం చేశారు.
- కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగా నిర్మలా సీతారామన్ బాధ్యతలు చేపట్టారు.
- తదుపరి ఆర్మీ చీఫ్‌గా లెఫ్టినెంట్ జనరల్ ఉపేంద్ర ద్వివేదీని కేంద్ర ప్రభుత్వం నియమించింది.
- సిక్కిం ముఖ్యమంత్రిగా 'సిక్కిం క్రాంతికారి మోర్చా (SKM)అధ్యక్షుడు ప్రేమ్‌సింగ్ తమాంగ్ ప్రమాణస్వీకారం చేశారు.
- పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జులై 22 నుంచి ఆగస్టు 9 వరకు జరుగుతాయి.
- అరుణాచల్ ప్రదేశ్ సీఎంగా వరుసగా మూడోసారి బీజేపీ నాయకుడు పెమా ఖండూ ప్రమాణస్వీకారం చేశారు.
- ఉత్తరాఖండ్‌లోని జోషిమఠ్ పేరు జ్యోతిర్మఠ్‌గా మార్చారు.
- జాతీయ భద్రతా సలహాదారుగా అజిత్ దోవల్ ను మూడవసారి నియమించారు.
- ప్రపంచ ఆర్థిక వేదిక(డబ్ల్యూఈఎఫ్) విడుదల చేసిన లింగ వ్యత్యాస సూచీలో భారత్ 129వ స్థానంలో నిలిచింది.
- పునరుత్పాదక ఇంధన సామర్థ్యంలో భారత్ ప్రపంచంలో నాలుగో అతిపెద్ద వ్యవస్థగా ఎదిగింది, సోలార్ విద్యుత్ సామర్థ్యంలో నాలుగో స్థానంలో ఉంది.
- పునర్వినియోగ వాహక నౌక పుష్పక్ ల్యాండింగ్ ఎక్స్‌పరిమెంట్‌లో ఇస్రో మూడోసారి విజయన్ని సాధించింది. పుష్పక్ పూర్తిగా పునర్వినియోగ పరచదగిన సింగిల్ స్టేజ్-టు-ఆర్బిట్ వాహనం. కర్ణాటకలోని చిత్రదుర్గ ఏరోనాటికల్ టెస్ట్ రేంజ్‌లో ఈ ట్రయల్ ప్రయోగాన్ని నిర్వహించారు. దాదాపు 320 కిలో మీటర్ల వేగంతో నేల మీదకు దిగిన పుష్పక్ సొంతంగా రన్‌వే పై ల్యాండ్ అయింది.
- అయోధ్యలో బాల రాముడి విగ్రహానికి ప్రాణ ప్రతిష్ఠ చేసిన ఆలయ ప్రధాన పూజారి పండిట్ లక్ష్మీ కాంత్ దీక్షిత్ (86) కన్ను మూశారు.
- లోక్‌సభ ప్రొటెం స్పీకర్‌గా భర్తృహరి మహతాబ్‌ను నియమించారు.
- ప్రపంచంలోనే ఎత్తైన చీనాబ్ రైల్వే బ్రిడ్జ్‌పై సంగల్‌దాన్ నుంచి రియాసి మధ్య ఓ ప్యాసింజెర్ రైలును నడి ట్రయల్ రన్ నిర్వహించారు.
- కృత్రిమ మేధ (ఏఐ) ద్వారా సృష్టించిన అందగత్తెల కోసం ప్రపంచంలోనే తొలిసారి నిర్వహించిన 'ఫ్యాన్‌వ్యూలో భారత ఏఐ అందగత్తె జారా శతావరి మిస్ ఏఐ టాప్-10లో నిలిచింది.
- 1975 జూన్ 25న నాటి ప్రధాని ఇందిరా గాంధీ ఎమర్జెన్సీ విధించిన రోజును ఇకపై ఏటా 'రాజ్యాంగ హత్యా దినం'గా పాటించాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు.
- 2060 నాటికి భారతదేశ జనాభా సుమారు 170 కోట్లు అవుతుందని ఐక్యరాజ్య సమితి అంచనా వేసింది.
- నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో(ఎన్‌సీఆర్‌బీ) విడుదల చేసిన నివేదిక ప్రకారం 2022 సంవత్సరంలో దేశంలో 1.71 లక్షల మంది ఆత్మహత్య చేసుకున్నారు
- బ్రిటన్ పార్లమెంట్ కు లీసెస్టర్ ఈస్ట్ స్థానం నుంచి ఎంపీగా గెలుపొందిన భారతీయ సంతతికి చెందిన శివానీ రాజా భగవద్గీతపై ప్రమాణం చేశారు.
- రామేశ్వరం నుంచి శ్రీలంక లోని మన్నార్ దీవిని కలుపుతూ సముద్రంలో ఉన్న 'రామ సేతు' వంతెనకు సంబంధించి పూర్తి మ్యాప్‌ను 'ఇస్రో' సైంటిస్టులు ఆవిష్కరించారు.
- హ్యారీపోటర్ ఫాంటసీ కథల్లోని 'సలాజర్ పిట్ వైపర్' అస్సాంలోని 'కజిరంగజాతీయ పార్క్'లో కనపడింది.
- మోసపూరిత ఫోన్‌కాల్స్, మొబైల్ సందేశాలను అరికట్టేందుకు 'చక్షు యాప్'ను ట్రాయ్ (టెలికం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా) ప్రారంభించింది.
- భారత పురుషుల జట్టు ప్రధానకోచ్‌గా మాజీ క్రికెటర్ గౌతం గంభీర్
- దేశంలో షెడ్యూల్డ్ కులాల వారిపై 2022లో జరిగిన మొత్తం దౌర్జన్యం కేసులలో 97.7 శాతం కేసులు 13 రాష్ట్రాలలోనే చోటుచేసుకున్నాయి. వీటిలో యూపీ అగ్రస్థానంలో ఉండగా, రాజస్థాన్, మధ్యప్రదేశ్ తర్వాతి స్థానాల్లో ఉన్నట్టు ప్రభుత్వ నివేదిక వెల్లడించింది.
- భారతదేశం ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఇథనాల్ ఉత్పత్తిదారు మరియు వినియోగదారు అని కేంద్ర ఆహార మంత్రి ప్రహ్లాద్ జోషి చెప్పారు.
- వాతావరణ సూచనల ఖచ్చితత్వాన్ని మెరుగు పరచే 'అర్కా', 'అరుణిక' అనే హై పెర్ఫార్మెన్స్ కంప్యూటింగ్ సిస్టమ్‌లను ప్రధాని మోదీ ప్రారంభించారు.
- తమిళనాడు సీఎం స్టాలిన్ తన మంత్రి వర్గంలో క్రీడల శాఖ మంత్రి ఉదయనిధి స్టాలిన్‌ను ఉప ముఖ్యమంత్రిగా నియమించారు.
- విక్రాంత్ మాస్సే నటించిన 12th ఫెయిల్ సినిమాను సుప్రీంకోర్టులో ప్రదర్శించారు.
- 'మన్ కీ బాత్' రేడియో ప్రోగ్రామ్ పదో సంవత్సరంలోకి అడుగుపెట్టింది.'మన్ కీ బాత్' కార్యక్రమాన్ని 2014 అక్టోబర్ 3వ తేదీన ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించారు. ప్రతీనెల చివరి ఆదివారం ప్రసారమయ్యే 'మన్ కీ బాత్' ప్రోగ్రాం ద్వారా ప్రధాని ప్రజలతో ఆ నెలలో జరిగిన అంశాలు, వివిధ రంగాల్లో భారతీయులు సాధించిన విజయాలు సహా అనేక విషయాలను ప్రజలతో పంచుకుంటారు.




దేశంలోని మొత్తం 543 లోక్‌సభ స్థానాలకు మొత్తం 7 దశలలో ఎన్నికలు జరిగాయి. అధికార బీజేపీ కూటమి 292 సీట్లు, కాంగ్రెస్ నేతృత్వంలో ఇండియా కూటమి 234 సీట్లు సాధించగా మిగిలిన పార్టీలు 17 సీట్లు సాధించాయి.

## ఎమ్మెల్యే అఖిలప్రియను మర్యాదపూర్వకంగా కలిసిన సిఐ దస్తగిరి బాబు


ఎమ్మెల్యే అఖిలప్రియ కు పూల మొక్క అందిస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియను సిరివెళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన దస్తగిరి బాబు మంగళవారం మర్యాదపూర్వకంగా ఆమె కార్యాలయంలో కలిశారు. ఎమ్మెల్యే భూమా అఖిలప్రియని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సిఐ దస్తగిరి బాబుకు అభినందనలు తెలిపారు. ప్రజలందరితో అనుకూలంగా ఫ్రెండ్లీ పోలీస్ లాగా ఉండాలని అసాంఘిక కార్యకలాపాలకు పాటు పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సూచించారు.

# సారా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు..!

**- 400 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం.. - ఎక్సైజ్ ఎస్ఐ భాష్యం శ్రీనివాసులు**



**నందికొట్కూరు రూరల్ మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల్లో నాటు సారా తయారు చేసిన విక్రయించిన అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవని నందికొట్కూర్ ఎక్సైజ్ ఎస్ఐ భాష్యం శ్రీనివాసులు హెచ్చరించారు. మంగళవారం మండల పరిధిలోని కోళ్లబావాపురం గ్రామంలో నంద్యాల జిల్లా ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి ఎస్ రవికుమార్ ఆదేశాల మేరకు నందికొట్కూరు మండలం లోని కోళ్ల బావాపురం గ్రామం లోని అటవీ ప్రాంతంలో నాటు సారా స్థావరాలపై దాడులు జరిపి 400 లీటర్లు బెల్లం ఊట ధ్వంసం చేశారు. అనంతరం గ్రామ ప్రజలకు నవోదయం 2.0 అవగాహన కార్యక్రమం నిర్వహించడం అయినది. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ శివన్న ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ జయరాముడు ,రేషన్ డీలర్ నాగలక్ష్మి ,మరియు ఎక్సైజ్ ఎస్సై ఎస్ఎం డి జఫరుల్లా ,సిబ్బంది ఎం. శేఖర్య నాయకుడు ఎం .శివన్న పి .రమీజా ,ఎన్ .కృపావర కుమారి తదితరులు పాల్గొన్నారు.

# ఆహార నియమాలతో ఆరోగ్యం పదిలం

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఆర్. వెంకట రమణ**


డాక్టర్ ఆర్. వెంకట రమణ

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** వేసవిలో అన్ని రకాలుగా జాగ్రత్త లు పాటిస్తేనే ఆరోగ్యంగా ఉండగలం.అందులో ప్రధానమైనది ఆహారం. ఈ విషయంలో అలవాట్లను మార్చుకుంటే ఎంతో మంచిదని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఆర్. వెంకట రమణ సూచిస్తున్నారు. అన్ని రకాల పండ్లతోపాటు ఈ కాలంలోలభించే మామిడి తింటే ఏ, డీ విటమిన్లుశరీరానికి సమృద్ధిగా అందుతాయి. పుచ్చకాయ,కర్బూజా వంటివి తింటే శరీరానికి మేలుచేస్తాయి. శీతల పానీయాలకు దూరంగా ఉండటంమంచిది. వాటికి బదులు కొబ్బరి నీరుతాగడానికి ప్రాధాన్యమివ్వాలి. కాఫీ,టీలకు కూడా సాధ్యమైనంత దూరంగా ఉండాలి. పిల్లలకు మజ్జిగ, నిమ్మరసం, కొబ్బరి నీళ్లు,గ్లూకోజ్ నీరు, ఎండు ఖర్జూరం వంటివిఇవ్వాలి.మాంసాహారాన్ని పరిమితంగా తినడమే మంచిదని తెలిపారు. నిత్యం వ్యాయామం చేయడంతోపాటుఆహార నియమాలు పాటిస్తే ఆరోగ్యంగా ఉండవచ్చునిచెబుతున్నారు.ఆహార పదార్థాల్లో నూనె తగ్గించుకోవాలి.వేపుళ్లకు దూరంగా ఉండటం మంచిదన్నారు.


# వ్యక్తుల కన్నా యూనియన్ గొప్పది

**– రాష్ట్ర ఎపిడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్యామ్‌సుందర్‌లాల్– ముగ్గురి సభ్యత్వం రద్దు**

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** వ్యక్తుల కన్నా యూనియన్ గొప్పదని ఎపియుడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఖండే శ్యామ్‌సుందర్ లాల్ అన్నారు. మంగళవారం రామకృష్ణ పిజి కళాశాలలో నంద్యాల జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. నంద్యాల జిల్లా ఎపియుడబ్ల్యూజే అధ్యక్షులు మధుబాబు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో శ్యామ్‌సుందర్ లాల్ మాట్లాడుతూ నంద్యాల జిల్లాలోని నియోజకవర్గాల్లో ఎపియుడ బ్ల్యూజే కార్యాలయాల కోసం ఆయా ఎమ్మెల్యేలను కోరాలన్నారు. కోవెలకుంట్ల ఎపియుడబ్ల్యూజే భవనం అంశాన్ని మంత్రి బిసి జనార్థన్‌రెడ్డితో మాట్లాడామన్నారు. వచ్చే నెల ఒంగోలులో రాష్ట్ర మహాసభలు జరుగనున్నాయన్నారు. పాత్రికేయుల పిల్లలకు ఫీజు రాయితీల కోసం డిఇఓ జనార్ధన్‌రెడ్డి జారీ చేసిన ప్రొసెడింగ్స్ కొన్ని చోట్ల అమలు కాలేదని గుర్తు చేశారు. కలెక్టర్ గణియా రాజకుమారి ఇందుకు సానుకూలంగా స్పందించినా డిఇఓ యాజమాన్యాలు సాధ్యాసాధ్యాలను పరిశీలించి ఫీజు రాయితీ ఇవ్వాలని ఆదేశించడంతో కొన్ని యాజమాన్యాలు ఫీజు రాయితీని ఇవ్వలేదన్నారు. రాష్ట్రంలోని 26 జిల్లాల్లోని 20 జిల్లాలకు పైగా ఆయా డిఇఓలు 50 నుంచి 60 శాతం రాయితీ ఇవ్వాలని ఉత్తర్వులు జారీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. జిల్లాలో కొందరు యూనియన్ సభ్యులు యూనియన్‌తోపాటు యూనియన్ పెద్దలను , కమిటి పెద్దల పట్ల తరచూ తీవ్ర పదజాలాన్ని ప్రస్థావించడాన్ని రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు దృష్టికి తీసుకొని వెళ్లామన్నారు. జిల్లా కమిటి సమావేశంలో క్రమ శిక్షణా చర్యలు తీసుకోవాలని ఆదేశించారన్నారు. రాష్ట్ర అధ్యక్షుల ఆదేశాల మేరకు నంద్యాల జిల్లాలోని విజయ్, చంటి, రంగల సభ్యత్వాన్ని రద్దు చేస్తూ సమావేశం తీర్మాణించింది. భవిష్యత్తులో యూనియన్‌తో పాటు యూనియన్ పెద్దలపట్లవ్యతిరేకవ్యాఖ్యలుచేసేవారిపైక్రమశిక్షణాచర్యలు తప్పవన్నారు.



# గ్రామాలలో ప్రశాంత జీవనం సాగించాలి



**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :** గ్రామాలలో ప్రజలు ప్రశాంత జీవనం సాగించాలని గొడవలకు దూరంగా ఉండాలని గోనెగండ్ల సీఐ విజయభాస్కర్ అన్నారు. మంగళవారం రాత్రి పెద్దనేలటూరు గ్రామంలో పోలీసులు పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించారు. గ్రామంలో నెల కొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సీఐ మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలు ప్రశాంత జీవనం కోరుకోవాల ని అయతే కొంతమంది నాయకులు ప్రజల మద్య ఘర్షణలు తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు చేస్తుంటారు కాని వారి మాటలకు లొంగి ఘర్షణల జోలికి పోరాదని కోరారు. భూసమస్యల వల్లనే చాల గ్రామాల లో ఘర్షలు జరుగుతూ ఉంటాయి వాటిని అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. గ్రామాలాలో అసాంఘిక కార్యక్రమాలు జరిగుతూ ఉంటే వాటిని మా దృష్టికి తీసుకురావాలన్ని గ్రామాలస్థులకు సూచించారు. ద్విచక్రవాహనాలలో ప్రయాణించే సమయంలో తప్పక రోడ్డు జాగ్రత్తలను పాటించాలని కోరారు. ఇటీవల సైబర్ క్రైమ్స్ పెరుగుతున్నాయని వాటి పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని కోరారు. పెద్దనేలటూరు గ్రామ పెద్దలు, యవకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గొర్రెల కాపారులపై గర్రెల కాపారుల దాడి..!


బాధితుల గాయలను పరిశీలిస్తున్న ఏఎస్ఐ. ఆంజనేయులు

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ మండలంలో మంగళవారం గొర్రెల కాపరులపై గర్రెల కాపరుల దాడి చేసిన ఘటన చోటు చేసుకొంది.రాబడిన సమాచారం మేరకు స్థానిక సి. బెళగల్ గ్రామానికి చెందిన బోయ సురేష్, బోయ మిన్నల, బోయ వెంకటేష్, బోయ లింగన్నలు వీరికున్న గొర్రెల మందను స్థానిక పొలిమేర పొలాల్లో మేపుతుండగా అక్కడనే పోలకల్ గ్రామానికి చెందిన గర్రెల మంద కూడా మెపుకొనుటకు జరిగిన విషయంలో పోలకల్ గొర్రెల కాపరులు తమ గ్రామాన్నికి చెందిన ఇతర వ్యక్తులను పిలిపించుకొని సి. బెళగల్ గొర్రెల కాపరుల పై సుమారు పదిహేను మందికి పైగా గరక నారాయణ, గరక తిరుమలేష్, గరక వెంకటేష్,వడ్డేపల్లి రాముడు, గరక వెంకటేష్ ఇతని ఇద్దరు కుమారులు వచ్చి కర్రలతో ముక్కుమూడీగా దాడి చేసి గాయపరించిన నేపథ్యంలో దాడిలో గాయపడిన సి. బెళగల్ గొర్రెల కాపరులు బోయ. వెంకటేష్, బోయ మిన్నల, బోయ సురేష్, బోయ లింగన్నలు స్థానిక పోలీసు స్టేషన్ నందు ఏఎస్ఐ. ఆంజనేయులు కు ఫిర్యాదు చేశారు. అనంతరం గాయపడిన వీరిని వైద్యం కోసం కర్నూల్ ప్రభుత్వ హాస్పిటల్‌కు పంపించామని, ఘటనపై విచారించి ఏఎస్ఐ కేసు నమోదు చేస్తామని ఏఎస్ఐ ఆంజనేయులు తెలిపారు.

# ఎమ్మెల్యే బీవీని కలిసిన బుడగ జంగం నాయకులు

**ఎమ్మిగనూరుటౌన్,మేజర్‌న్యూస్ :** అసెంబ్లీ సమావేశాల్లోబేడ బుడుగల సమస్యలపై లేవనెత్తిన ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వర రెడ్డిని టీడీపీ నాయకులు మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు ఆధ్వర్యంలో బుడగ జంగం నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పూల మాలలువేసి సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ మీ కుల ధ్రువీకరణ పత్రాల గురించి ఎంపీలు బస్తిపాటి నాగరాజు, బైరెడ్డి శబరిలతో చర్చించి పార్లమెంట్‌లో ఆమోదించేలా కృషి చేస్తానని తెలిపారు. డిఎస్సి నోటిఫికేషన్‌లో బుడగ జంగం కులం దరఖాస్తు చేసుకోవడానికి రావడం లేదని ఎమ్మెల్యే దృష్టికి వారు తీసుకువెళ్లారు. ఈ విషయాన్ని విద్యాశాఖ మంత్రి లోకేష్‌దృష్టికి తీసుకువెళ్లి మీసమస్యనుపరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంకుల మహా లింగప్ప , రుద్రాక్షల దస్తగిరి, ఎప్ప నరసింహ ,ఎప్పి భీమన్న ,కొండపల్లి పెద్ద ఎల్లప్ప, కలగొట్ల దుర్గాప్ప, ,నాగలదిన్నె గిడ్డయ్య, సౌకరిసుంకన్న, సిరిగిరి బాలయ్య, ఎర్ర సుంకన్న, ఇప్పి వెంకటేశ్ ,ఇప్పే లక్ష్మన్న, సిరవాటి జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.



# పదవీ విరమణ ఉద్యోగంలో ఒక భాగం


పదవి విరమణ దృశ్యం

**బనగానపల్లెరూరల్,న్యూస్:** ఉద్యోగికి పదవీ విరమణ అనేది ఉద్యోగంలో ఒక భాగమని ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు టీడీపీ వాణిజ్య విభాగాల నంద్యాల జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య తెలిపారు. మంగళవారంనాడు పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గాలి బాల గంగాధర్ రెడ్డి పదవీ విరమణ కార్యక్రమానికి టంగుటూరు శీనయ్య ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ ఉద్యోగంలో ఒక భాగమని వారు తెలిపారు. గాలి బాల గంగాధర్ రెడ్డి నేడు పదవీ విరమణ చేయుచున్నారని వృత్తిరిత్యా ఎన్ని సవాళ్లు ఎదురైన స్వీకరించి విద్యార్థులకు అత్యుత్తమ విద్యను అందించడంలో తనదైన పాత్రను పోషించారని గత రెండు సంవత్సరాల క్రితం బనగానపల్లె బాలికల ఉన్నత పాఠశాలకు వచ్చి అనతి కాలంలోనే విద్యార్థుల మనస్సులో చెరగని ముద్ర వేసుకున్నారని పదవి విరమణ తరువాత వారు కుటుంబంతో ఆనందంగా గడపాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల డిప్యూటీ డి.ఈ.ఓ శంకర్ ప్రసాద్, ఎం.ఈ.ఓ రామసుబ్బయ్య, ఎం.ఈ.ఓ, బ్రహ్మం నాయక్ ఎం.ఈ.ఓ రఘురామిరెడ్డి, ఎం.ఈ.ఓ మనోహర్ రెడ్డి, శ్రీధర్‌రావు ఎం.ఈ.ఓ, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు ఐ.వి పక్కీరారెడ్డి, టీచర్ నాగరాజు, సత్యప్రకాష్ , ప్రతాప్, సీనియర్ న్యాయవాది నాగేందర్ రెడ్డి, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మల్లారెడ్డి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ధరణి దినోత్సవ వేడుకలు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణంలో ప్రపంచ ధరణి దినోత్సవ వేడుకలు మంగళవారంఘనంగాజరిగాయి.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ ఆధ్వ ర్యంలో అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ అధ్యక్షులు టి అమీర్ బాషా ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ టౌన్ లోని ప్రజ్ఞ హైస్కూల్లో కార్యక్రమం లోహించారు. హెచ్ఎం భాష, మద్దిలేటి, కృష్ణయ్య, మాధవి, రాజు, ఉపాధ్యా బృందం మరియు విద్యార్థులతో కలిసి భూగోళ చిత్రపటాన్ని ఇప్పిస్తూ నేల తల్లిని కాపాడు కోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అమీర్ భాష విద్యార్థులకు అవగాహన కల్పిం చారు. ప్రపంచ ధరణి దినోత్సవ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ తో భూమిని కాపాడు కుందాం, మొక్కలనునాటుదాం,పకృతిని కాపాడుకుందాం, ప్లాస్టిక్ రహిత సమాజం నిర్మిద్దాం, కాలుష్యాన్ని నివారిద్దాం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదాంవిద్యార్థులతోప్రతిజ్ఞ చేయించారు.



సూర్య www.suryaa.com



# ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యం : మంత్రి బిసి

**బనగానపల్లెమేజర్,న్యూస్‌:** ప్రజా సమస్యల పరిష్కారానికే మొదటి ప్రాధాన్యం ఇస్తామని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి అన్నారు. వేసవి కారణంగా గ్రామాలలో త్రాగునీటి సమస్యలపై ఎక్కువ అర్జీలు రావడంతో త్రాగునీటి సమస్యను తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. మంగళవారంనాడు బనగానపల్లె క్యాంపు కార్యాలయంలో వారు ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఒక్క బనగానపల్లె నియోజకవర్గం నుండే కాక నంద్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రజలు వారి సమస్యల పరిష్కారం కోసం మంత్రి బి.సికి వినతీపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం



అర్జీలను స్వీకరిస్తున్న దృశ్యం

అధికారంలోకి వచ్చాక ప్రజా సమస్యల పరిష్కారానికే మొదటి ప్రాధాన్యాన్ని ఇస్తున్నామని అన్నారు. వచ్చిన అర్జీలలో కొన్నింటికి వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు ఫోన్ ద్వార ఆదేశాలు జారీ చేశారు. అర్జీలన్నింటిని ఆయా శాఖల అధికారులకు పంపించి వారి సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి బి.సి తెలిపారు. సంజామల మండలంలోని నొస్సం గ్రామంలో దేవాలయానికి ధూపదీప నైవేద్య పథకం కిందికి తీసుకు రావాలని పురోహితులకు గౌరవ వేతనం అందించాలని గ్రామస్థులు కోరగా అందుకు మంత్రి బి.సి సానుకూలంగా స్పందించారు. వీటితోపాటు పెన్షన్లు, సిమెంట్ రోడ్లు కావాలని ఆయా గ్రామ ప్రజలు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు.

# అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకుంటాం..

## ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** అకాల వర్షాలతో నష్ట పోయిన రైతులను ఆదుకొంటామని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ హామీ ఇచ్చారు. నియోజ కవర్గంలోని రుద్రవరం మండలం ఆలమూరు గ్రామంలో 3 రోజుల క్రితం అకాల వర్షాల వల్ల పంట నష్టం వల్ల ఇబ్బంది పడుతున్న రైతులను ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మంగళవారం పరామర్శించారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రుద్రవరం మండలం ఆలమూరు గ్రామం లోనే 80 ఎకరాల వరకు పంట నష్టం జరిగిందన్నారు.అరటి 20 ఎకరాలు , అలాగే బొప్పాయి ఆకు తోట ఇలా చాలా వరకు పంట నష్టం జరిగిందని కేంద్ర ప్రభుత్వంలో గతంలో ఎకరాకు అరటి కి 25000 బొప్పాయికి 15000 ఇచ్చేవారు అన్నారు. ఇప్పుడు అరటికి 35000 వేలు, బొప్పాయికి 25000 వేలు కేంద్రం పెంచడం జరిగింది అన్నారు. హెక్టర్ కు రైతుకు ఇది సరిపోకుంటే కలెక్టర్ గారితో మాట్లాడి మన ప్రభుత్వం అధికారంలో ఉంది కనుక సంబంధిత అధికారులతో మాట్లాడి ఎక్కువ వచ్చేలాగా చూస్తానని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ రైతులకు హామీ ఇచ్చారు. నష్టపోయిన రైతులు అందరికీ త్వరగా అమౌంట్ వచ్చేలాగా చూసి మళ్లీ రైతులందరూ పంటలు వేసుకునేలాగా దగ్గర ఉండి చూసుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే అఖిలప్రియ ఆదేశాలు జారీ చేశారు.గత వైసిపి ప్రభుత్వం లో రైతులను పట్టించుకునే నాధుడే లేదని ఇప్పుడు టిడిపి ప్రభుత్వం అలా కాదు అని నష్టపోయిన రైతులందరికీ కచ్చితంగా త్వరగా అమౌంట్ వచ్చేలాగా చూస్తారని రైతులను పట్టించుకునే ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది టిడిపి ప్రభుత్వమేనని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# నేర సమీక్షా సమావేశం

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** ఆళ్లగడ్డ పోలీసు అధికారులతో క్రైం అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ సిస్టమ్ కేసుల ఆధారంగా జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. మంగళవారం బొమ్మలసత్రంలోని జిల్లా పోలీసు కార్యాలయం కాన్ఫరెన్స్ హాలులో ఆళ్లగడ్డ పోలీసు అధికారులతో ఎస్పీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో నేర నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై, ప్రాధాన్యతపై వివరించారు. ప్రస్తుతం నమోదైన కేసుల పురోగతిపై ఆయన ఆరాతీశారు. సైబర్ క్రైం, ఫోక్సో కేసులు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసుల దర్యాప్తు పురోగతిపై దృష్టి సారించాలని తెలిపారు. తప్పు చేసిన వారికి శిక్ష పడేలా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఫోక్సో కేసులో నిందితులపై రౌడీ షీట్ ఓపెన్ చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రహదారి ప్రమాదాల నివారణ కొరకు హెచ్చరిక బోర్డులు, బార్డర్ లైన్స్, తదితర చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లా సరిహద్దు, టోల్‌గేట్‌ల వద్ద నిరంతరం నిఘా ఉంచాలని తెలిపారు. అక్రమ




మాట్లాడుతున్న ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా

రవాణా జరుగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పల్లె నిద్ర కార్యక్రమాన్ని విరివిగా నిర్వహించి శక్తి యాప్, తదితర నేరాల పట్ల అవగాహన కల్పించాలని అన్నార. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు, ఆళ్లగడ్డ డిఎస్పీ ప్రమోద్, సిఐలు, ఎస్సైలు, తదితరులు పాల్గొన్నారు.

# ఫారెస్టు బీట్ ఆఫీసర్ల సమస్యలు పరిష్కరిస్తాం – మంత్రి బి.సి



మంత్రి బి.సికి సమస్యలు వివరిస్తున్న అటవీ శాఖ అధికారులు

**బనగానపల్లెమేజర్,న్యూస్‌:** అటవీశాఖలో పని చేస్తున్న బీట్ ఆఫీసర్ల సమస్యలను డిప్యూటీ సి.ఎం పవన్ కళ్యాన్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని రాష్ట్ర రోడ్లు మరియు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి తెలిపారు. బనగానపల్లె క్యాంపు కార్యాలయంలో ఉమ్మడి కర్నూలు జిల్లాకు చెందిన జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్ అసోషియేషన్ మంత్రిని కలిసి వారి సమస్యలను పరిష్కరించాలని వినతీపత్రం అందజేశా రు. రాష్ట్రంలోని అటవీశాఖలో 15 నుండి 20 సంవత్సరాలుగా ఫారెస్ట్ బీట్ ఆఫీర్లుగా పని చేస్తున్న తమ కు ఎలాంటి ప్రమోషన్స్ దక్కలేదని వారు తమ సమ స్యను వివరించారు. తెలంగాణలో కల్పించిన విధంగా ఆంధ్రప్రదేశ్‌లో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ల నుండి ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లుగా ప్రమోషన్ కోటాను 50శాతం నుండి 85 శాతానికి పెంచేటట్లు సహకరించాలని మంత్రిని కోరారు. పోలీసు శాఖ మాదురిగా అటవీ శాఖలో సైతం 15రోజుల అదనపు సెలవులు అమలు పర్చాలని కోరారు. తద్వార ఈ శాఖలో పని చేస్తున్న 2000 మంది ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లుకు న్యాయం జరు గుతుందని వారు కోరారు. అటవీశాఖ అధికారులు త న దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను ఉప ముఖ్య మంత్రితో చర్చించి పరిష్కరిస్తామని హామి ఇచ్చారు.

# నేడు పది ఫలితాలు విడుదల

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** పదవ తరగతి పరీక్షల ఫలితాలు నేడు విడుదల కానున్నాయి. ఫలితాలను ఉదయం 10గంటలకు విజయవాడ కేంద్రంగా రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా విడుదల చేసేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. జిల్లాలో పదవ తరగతి పరీక్షలు 40,776మంది విద్యార్థులు రాశారు. గత నెల 17నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు పరీక్షలు జరిగిన సంగతి తెలిసిందే. పరీక్షల ఫలితాల నేపథ్యంలో విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యాలు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నాయి. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది మెరుగైన ర్యాంకులు సాధిస్తామని జిల్లా విద్యా శాఖ అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# నిరుపేదల పాలిట వరం ముఖ్యమంత్రి సహాయ నిధి – మంత్రి బి.సి



చెక్కులను పంపిణీ చేస్తున్న మంత్రి బి.సి

**బనగానపల్లెరూరల్,న్యూస్‌:** ముఖ్యమంత్రి సహాయ నిధి ఆరోగ్యంతో బాధపడుతున్న నిరుపేదల పాలిట వరంగా మారిందని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి అన్నారు. మంగళవారం నాడు బనగానపల్లె పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో 21మంది బాధితులకు 34లక్షల విలువైన చెప్పులను మంత్రి బి.సి చేతులమీదుగా పంపిణీ చేయడం జరిగింది. బనగానపల్లె పట్టణానికి చెందిన కర్నాటి వెంకట సుశాంత్ రెడ్డి తీవ్ర అనారోగ్య కారణంగా బాధపడుతున్న నేపథ్యంలో ముందస్తు వైద్య ఖర్చుల నిమిత్తం లెటర్ ఆఫ్ క్రెడిట్ కింద ఇవ్వ వలసినదిగా మంత్రి దృష్టికి తీసుకురాగా సానుకూలంగా స్పందించిన మంత్రి లెటర్ ఆఫ్ క్రెడిట్ ద్వార 10లక్షల రూపాయల చెక్కును బాధితుడికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చంద్రబాబు ఆధ్వర్యంలో నూతన ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యానికి అండగా నిలుస్తూ కొండంత భరోసానిస్తుందని తెలిపారు. ఈ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వార ఎన్నో కుటుంబాలకు లబ్ది చేకూరుతుందని తెలిపారు.

# శ్రీ చౌడేశ్వరీ అమ్మవారి ఆలయ అభివృద్ధికి విరాళం



**బనగానపల్లెరూరల్,న్యూస్‌:** నందవరం శ్రీ చౌడేశ్వరీ అమ్మవారి ఆలయ అభివృద్ధి కొరకు నందవరం గ్రామ వాస్తవ్యులు కీ.శే. పెద్ద భాస్కరయ్య గారి పెద్ద వెంకటపతి కీ.శే. శేషమ్మ గారి కుమారుడు మరియు పోకం చిన్న వెంకట రెడ్డి, కీ.శే పెద్ద మూగెమ్మ గార్ల అల్లుడు పెద్ద మహదేవుడు మరియు వెంటమ్మ వారి తల్లితండ్రులు అత్తా మామల జ్ఞాపకార్థం ఆలయ అభివృద్ధికి 25116 రూపాయల విరాళాన్ని డెవలప్‌మెంట్ కమిటీ ఛైర్మెన్ పి.వి కుమార్ రెడ్డి సమక్షంలో ఆలయ వేద పండితులకు అందజేశారు.

# రహదారి నిర్మాణ పనులు పరిశీలన

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్ :** నగరంలో 13వ వార్డు బంగారు పేటలో జరుగుతున్న సిసి రహదారి నిర్మాణ పనులను నగరపాలక యస్‌ఈ రాజశేఖర్ సోమవారం పరిశీలించారు. ఆనంద్ థియేటర్ వెనుకభాగంలో కెసి కెనాల్ పక్కన, ప్రధాన రహదారి నుండి కెవిఆర్ కళాశాల సమీపం వరకు రూ.40లక్షల వ్యయంతో ఈ రహదారి నిర్మాణం చేపట్టారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంఈ సత్యనారాయణ, డిఈఈ క్రిష్ణలత, ట్రైనీ ఏఈ మహేష్ పాల్గొన్నారు.



రోడ్డు పనులు పరిశీలిస్తున్న యస్‌ఈ రాజశేఖర్